


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 248 | కర్నూలు | బుధవారం అక్టోబర్ 08 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. టీడీపీ నేతలతో చంద్రబాబు చర్చ

తిరుపతి, అక్టోబర్ 7: తెలంగాణ టీడీపీ నేతలతో ఆ పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (మంగళవారం) సాయంత్రం 7 గంటలకు సమావేశంకానున్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పట్ల అనుసరించాల్సిన విధానంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. కూటమి అభ్యర్థి విజయానికి నేతలు కృషి చేయాలని వారికి దిశానిర్దేశం చేయనున్నారు ముఖ్యమంత్రి. నారావారిపల్లె నుంచి చంద్రబాబు వచ్చిన వెంటనే తెలంగాణ నేతలతో ఉండవల్లి నివాసంలో సమావేశంకానున్నారు.కాగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ్ముడు నారా రామూర్తి నాయుడు మరణించి ఏడాది పూర్తయిన నేపథ్యంలో నారావారిపల్లెలో సంవత్సరీకం, స్మృతి వనం ఏర్పాటు చేశారు. ఈరోజు ఉదయం నారావారిపల్లె సమీపంలోని రంగపేట హెలిప్యాడ్‌కు చేరుకున్న సీఎం.. అక్కడి నుంచి నారావారిపల్లెలోని ఇంటికి చేరుకున్నారు. నారా రామూర్తినాయుడు సంవత్సరీకం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఆపై మధ్యాహ్నం రంగంపేట వద్ద ఉన్న హెలిప్యాడ్ నుంచి



తిరుగు ప్రయాణం అయి.. ఉండవల్లిలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నారావారిపల్లెలో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ప్రధాని శ్రీశైలం పర్యటన ఖరారు..

నంద్యాల, అక్టోబర్ 7: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. ఈరోజు (మంగళవారం) శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి, శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ



పాల్గొంటారని తెలిపారు.ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుంద న్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.


## జగన్‌కు హెలికాప్టర్ ఓకే.. రోడ్ షోకు నో పర్మిషన్



అనకాపల్లి జిల్లా, అక్టోబర్ 7: విశాఖపట్నం నుంచి మాకవరపాలెం వరకూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రోడ్ షోకు అనుమతి ఇవ్వలేమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ప్రకటించారు. మాకవరపాలెంలో నిర్మితమవుతున్న మెడికల్ కాలేజీ పనులను పరిశీలించడానికి ఈ నెల 9వ తేదీన జగన్ రానున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు (మంగళవారం) అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ విశాఖ నుంచి మాకవరపాలెం వరకు 63 కిలో మీటర్ల జాతీయ రహదారిపై కాన్వాయ్‌తో రావడానికి వైసీపీ శ్రేణులు అనుమతులు కోరినట్లు తెలిపారు. విశాఖ నుంచి మాకవరపాలెం వరకు హెలికాప్టర్‌పై మాజీ సీఎం జగన్ వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. జాతీయ రహదారి రోడ్డు మార్గంలో కూడళ్ల వద్ద జన సమీకరణ చేసే ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్డు మార్గంలో మాజీ సీఎం జగన్ పర్యటించేందుకు అనుమతులు నిరాకరిస్తున్నట్లు చెప్పారు. మాకవరపాలెం మెడికల్ కళాశాల వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేసి జగన్ మోహన్ రెడ్డి హెలికాప్టర్‌లో వచ్చేలా అనుమతి ఇచ్చామన్నారు.

## డీబీటీ నగదు బదిలీ ద్వారా ప్రభుత్వానికి రూ. 4.31 లక్షల కోట్లు ఆదా: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ముంబై, అక్టోబర్ 7: వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు మొత్తాల్ని ఆయా లబ్ధిదారులకు నేరుగా వాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తున్న విషయం విదితమే. ఇలా చేయడం వల్ల ప్రభుత్వానికి అక్షరాలా నాలుగు లక్షల 31 వేల కోట్ల రూపాయలు ఆదా అయిందని మీకు తెలుసా. ఇది నిజం. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ముంబైలో జరుగుతున్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్‌లో ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ కార్యక్రమం పాల్గొన్న కేంద్రమంత్రి ఈరోజు విదేశీ కరెన్సీ




సెటిల్‌మెంట్ సిస్టమ్‌ను కూడా ప్రారంభించారు. ఈ ఆధునిక వ్యవస్థ విదేశీ కరెన్సీ లావాదేవీలను రియల్-టైమ్ (తక్షణమే) ప్రాతిపదికన పూర్తి చేస్తుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం, ముంబైలో విదేశీ కరెన్సీని సెటిల్ చేయడానికి 36 నుండి 54 గంటలు పడుతుందని.. ఇవాళ ప్రారంభించిన గిఫ్ట్ సెటిల్ మెంట్ వ్యవస్థతో ఈ సమయం చాలా ఆదా అవుతుందని కేంద్రమంత్రి తెలిపారు. ఫలితంగా భారత్ ఇప్పుడు, హాంకాంగ్, టోక్యో, మనీలా సరసన చేరిందని మంత్రి తెలిపారు.దేశంలో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఫిన్‌టెక్, ఆధార్, ఐఖఎ, డిజిలాకర్ వ్యవస్థల్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ఎలా ముందుకెళ్తున్నామన్న విషయాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. దేశంలోని అన్ని వ్యవస్థలు టెక్నాలజీ వారధిగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. గోప్యతను కాపాడుతూ, ప్రతి పౌరుడిని ఉద్ధరించేలా, టెక్నాలజీ దినదినాభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. తద్వారా దేశం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని నిర్మలా సీతారామన్ అన్నారు.

## భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైల పర్యటనను విజయవంతం చేద్దాం: నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



శ్రీశైలం(దేవస్థానం) అక్టోబరు 7 నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం నల్లమల అరణ్యంలోని ప్రముఖ శైవక్షేత్రం, అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటై భూ కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను తన ఆహ్వానం మేరకు దర్శనం చేసుకునేందుకు ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం వస్తున్నారని తన ఆహ్వానం మన్నించి శ్రీశైలం వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యులు మేడా మురళీధర్, రేఖా గౌడ్ లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలుకగా, అర్చకులు, వేదపండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, చైర్మన్ రమేష్ నాయుడు, సభ్యులు మేడా మురళి, రేఖలకు స్వామి, అమ్మ వార్ల దర్శనం అనంతరం శేష వస్త్రాలతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం, స్వామి, అమ్మవార్ల చిత్రపటంలు అందించి ఆశీర్వదించారు. శ్రీశైలంలోనే ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్, శ్రీశైలదేవస్థానం ఈఓ శ్రీనివాసరావు, తదితర జిల్లా ఉన్నతాధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయముతో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీశైలం పర్యటనను విజయవంతం చేద్దాం అని కోరారు. ఇప్పటికే అమరావ తిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిలు, అన్ని శాఖల ఉన్నతాధికారులతో ప్రధాన మంత్రి శ్రీశైల పర్యటనవిజయ వంతంపై సమీక్షా చేశారని, తిరుమల తిరుపతి దేవస్థానంలా శ్రీశైల దేవస్థానంను కూడా అభివృద్ధి చేసేందుకు, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలనీ, ప్రధానమంత్రి ద్వారా శ్రీశైల దేవస్థానంకు సహాయ సహకారం, నిధులు కోరుదాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## 125 సీట్లలో ఆర్జేడీ పోటీ..



పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి భాగస్వాముల మధ్య సీట్ల పంపకాలకు సంబంధించిన ఫార్ములా ఖరారైనట్టు సమాచారం. పాట్నాలో మంగళవారంనాడు జరిపే మీడియా సమావేశంలో సీట్ల కేటాయింపుపై అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. కూటమిలో సీనియర్ భాగస్వామిగా రాష్ట్రీయ జనతా దళ్ ఉండనుంది. కాంగ్రెస్ 55 నుంచి 57 సీట్లకు పరిమితం కానున్నట్టు తెలుస్తోంది.సీట్ల కేటాయింపు ఫార్ములా ప్రకారం ఆర్జేడీ 125 సీట్లలో పోటీ చేయనుండగా, కాంగ్రెస్ 55 నుంచి 57 సీట్లలో పోటీ చేస్తుంది. వామపక్ష పార్టీలకు 35 సీట్లు కేటాయిస్తున్నారు. ముఖేష్ సాహ్నీ వీఐపీ పార్టీకి 20 సీట్లు, పశుపతి పరస్‌కు 3 సీట్లు, జార్ఖండ్ ముక్తి మోర్చాకు రెండు సీట్లు కేటాయించనున్నారు. పంపకాల ప్రక్రియ సజావుగానే ఉందని కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు చెబుతున్నప్పటికీ సీట్ల పంపకాలపై విభేదాలు ఇంకా తొలగలేదని చెబుతున్నారు.కాంగ్రెస్ 78 సీట్లు అడుగుతుండగా, 48 సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సుముఖంగా ఉన్నారు. దీంతో మధ్యేమార్గంగా కాంగ్రెస్‌కు 55 సీట్లు వరకూ కేటాయించవచ్చని అంచనా వేస్తున్నారు. సంప్రదాయబద్ధంగా పోటీ చేస్తున్న కొన్ని సీట్లు కాంగ్రెస్ వదులుకునేందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. ఉదాహరణకు పాట్నా జిల్లాలో గత ఎన్నికల్లో నాలుగు సీట్లకు పోటీ చేసిన కాంగ్రెస్ ఈసారి ఆ సీట్లను కోరుకోవడం లేదు. దీంతో గతంలో కాంగ్రెస్ చేతిలో ఉన్న సీట్లు ఇప్పుడు ఆర్జేడీ ఖాతాలోకి వెళ్లనున్నారు.

## పేద విద్యార్థికి వైద్య విద్య.. ఇదే కూటమి సర్కార్ లక్ష్యం: మంత్రి సత్యకుమార్

విశాఖపట్నం, అక్టోబర్ 7: గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయకపోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే



లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు.

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి షాక్

### మద్యం కేసులో ముందస్తు బెయిల్ నిరాకరణ

అమరావతి,అక్టోబర్7: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసింది. ఈ మేరకు మోహిత్ రెడ్డి పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. సుదీర్ఘ వాదనల అనంతరం ఇవాళ ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తుడా చైర్మన్‌గా ఉండగా మద్యం ముడుపులు తరలించేందుకు అధికార వాహనాలు వాడారనేది తనపై ఆరోపణలు ఉన్నాయి. తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు కేసులో ఇరికించారని, దర్యాప్తుకు సహకరిస్తానని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానని మోహిత్‌రెడ్డి తెలిపారు.

# సంపాదకీయం

## బీహార్ లో కులమే ప్రధానం...

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మొత్తం 2 దశల్లో బిహార్ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. మొదటి విడత ఎన్నికలు వచ్చే నెల 6వ తేదీన.. రెండో విడత అదే నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపింది. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఏర్పాటు చేసి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు. తొలి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 10వ తేదీన ప్రారంభం కానుండగా.. రెండో విడత ఈనెల 13వ తేదీన మొదలు కానుంది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న ఉపఎన్నికల తేదీలను కూడా ఈసీ వెల్లడించింది.బీహార్ ఓటర్ల జాబితా వివాదం మధ్య, కొన్ని రోజుల్లోనే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల వ్యూహాలను మెరుగుపరుచుకుంటున్నాయి. కానీ యథాప్రకారం అభ్యర్థుల ఎంపికలో కులం కార్డే కేంద్ర బిందువు అవుతుంది. ఏదైనా ఎన్నికల్లో రెండు విధాలుగా ఓటర్లను ప్రలోభపరచవలసి ఉంటుంది. ఐదేళ్ల క్రితం లాలూప్రసాద్ అప్పటి ఎన్నికలను అగ్డా (అగ్ర వర్గాలు), పిచ్చడా (వెనుకబడిన వర్గాలు) మధ్య పోరాటంగా అభివర్ణించారు. బిజెపిని సంప్రదాయ అగ్రకులాల, ఉన్నత వర్గాల పార్టీగా ప్రకటించారు. 2024లో 'ఇండియా కూటమి' కూడా రెండు విధాలుగా ప్రచారాన్ని ముందుకు సాగించాలని ఆకాంక్షించింది. వెనుకబడిన వర్గాలపైనే దృష్టిపెట్టి మరింత సంరక్షణ వారికి అవసరమని ప్రచారం సాగించింది బీహార్‌లో వెనుకబడిన వర్గాల సమీకరణకు సుదీర్ఘ చరిత్ర ఉంది. వలస కాలంనుంచే ఈ తరహా ఉద్యమాలు మొదలయ్యాయి. ఇవి రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టాయి. ఈ వెనుకబడిన వర్గాల సమీకరణే ఎన్నికల పోటీకి సాధనంగా ఉపయోగపడుతుంది. ఉన్నతవర్గాలు, తక్కువస్థాయి వర్గాలు అన్న తేడాయే విచక్షణకు దారితీస్తుంది. ఏదెలాగున్నా పొత్తులు, ప్రతిపొత్తుల ఆట, మొత్తంమీద పార్టీ వ్యవస్థలో రాజకీయ చీలికలు ఈ రెండు కోణాల దృష్టిని నిత్యం క్లిష్టం చేస్తున్నాయి. చారిత్రకంగా చూస్తే బిజెపి అభ్యర్థుల ఎంపిక ఉన్నత కులాల అనుకూలంగానే ఉంటుంది. 2020 లో బిజెపి 74 మంది ఎంఎల్‌ఎల్లో 33 మంది (40%) ఉన్నత కులాల వారే. అలాగే ఎక్కడా బిజెపి ముస్లిం అభ్యర్థులను ఎంపిక చేయదు. అంటే దీని అర్థం మిగతా అభ్యర్థులు ఒబిసి(26), ఇబిసి(2) నుంచి ఎంపిక చేసిన వారే. దీనికి విరుద్ధంగా జెడియు 43 మంది ఎంఎల్‌ఎల్లో 22 మంది ఒబిసి, ఇబిసిలకు చెందినప్పటికీ కేవలం 10 మంది మాత్రమే ఉన్నత కులాల వారు ఉన్నారు. చాలామంది జెడియు ఎంఎల్‌ఎల్లో ఏడుగురు కుర్మీలు, నలుగురు యాదవులతో కలుపుకుని స్థానిక ప్రాధాన్యం కలిగిన ఒబిసి గ్రూపులకు చెందినవారే. మరోవైపు ఆర్‌జెడి నిర్మొహమాటంగా పూర్తిగా యాదవులకే అనుకూలంగా ఉంటుంది. 2020లో. 44 సీట్లలో 26ను గెలుచుకుంది. బిజెపి, జెడియుకు భిన్నంగా ఆర్‌జెడి ముస్లిం అభ్యర్థులను నియమించింది. కాంగ్రెస్ కూడా అలాగే చేసింది. వాస్తవానికి ప్రధాన పార్టీలన్నిటిలో కాంగ్రెస్ లోనే ముస్లిం ఎంఎల్ఎల జనాభా ఎక్కువ. బిజెపి, జెడియు లేదా ఆర్‌జెడి ఏదైనా ఎన్నికైన ఒబిసి ఎంఎల్‌ఎల్లో మెజార్టీ స్థానిక ప్రాధాన్యం కలిగిన సామాజిక వర్గాలవారే ఎంపికయ్యారు. ఇబిసిలు ప్రచార వాక్చాతుర్యానికి కేంద్రబిందువే అయినప్పటికీ, చాలావరకు మినహాయింపబడ్డారు. బీహార్ జనాభాలో ఇబిసిలు దాదాపు 36 శాతం నుంచి 40 శాతం ఉన్నప్పటికీ, 2020 అసెంబ్లీలో వారి ప్రాతినిధ్యం కేవలం 11 శాతానికి పరిమితమైంది. చాలా పార్టీలు తమ టికెట్ల పంపిణీలో వైవిధ్యం చూపించినప్పటికీ ఫలితాలలో పెద్ద చీలిక కనిపించింది. తీవ్రమైన కుల విభజనే కీలకమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 22 శాతం ఓట్లతో ఆర్‌జెడి అతిపెద్ద పార్టీగా తెరపైకి వచ్చింది. 2014 నుంచి హిందీ బెల్టులో బిజెపి ఆధిపత్యం వహిస్తున్నా ఓట్లలో అయిదోవంతు మాత్రమే పొందగలిగింది. అభ్యర్థుల ఎంపికలో వైవిధ్యం చూపించాలని బిజెపి కాంక్షిస్తున్నా, అధికారంలో ఉండడానికి మిత్రవర్గాల పొత్తుపైనే ఆధారపడవలసి వస్తోంది. ముఖ్యంగా దాని ప్రధాన మిత్రపక్షం జెడియు తన జాతి మతపరమైన జాతీయవాద భాగాన్ని పంచకుండా ఇప్పటికీ సెక్యులర్‌శక్తిగా తన అస్తిత్వాన్ని ప్రదర్శిస్తోంది. కులాల చీలిక, వెనుకబడిన వర్గాల సుదీర్ఘ చారిత్రక ప్రభావం బిజెపి హిందుత్వవాదాన్ని అడ్డుకుంటున్నాయి. సామాజిక, ఎన్నికల పొత్తుల నిర్మాణానికే మొగ్గుచూపుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ వంటి చరిష్మా కలిగిన హిందుత్వరాజకీయ నేత లేకపోవడం కూడా బిజెపికి మైనస్ పాయింటే. మతపరమైన కేంద్రీకరణ బీహార్‌లో చాలా తక్కువ ప్రభావం చూపుతుంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే బీహార్ రాజకీయ వ్యాకరణ మౌలిక స్వరూపం మారే అవకాశం లేదు. 2023లో నితీశ్‌కుమార్ నిర్వహించిన కులాల గణన బట్టి బీహార్ రాజకీయాల్లో కులమే ప్రధాన బలమైన పునాదిగా వెల్లడవుతోంది. ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితాపై సమగ్ర సర్వే ఒకటి కాగా, మరొకటి ప్రశాంత్ కిశోర్ 'జనసూరజ్' ప్రచారం. పంజాబ్‌లో స్థానిక ఉన్నత వర్గాలను తిరస్కరించి ఓటర్లు బయటనుంచి వచ్చిన ఆమ్‌ఆద్మీపార్టీకి ఎలాగైతే పట్టం కట్టారో అలాగే బీహార్‌లో కూడా జరుగుతుందని ప్రశాంత్ కిశోర్ భవిష్యత్ రాజకీయ అంచనాలు వేస్తున్నారు. కానీ బీహార్ పంజాబ్‌లా కాదు. ఇక్కడ కులం అన్నది చాలా లోతుగా వేళ్లూనుకుంది. కిశోర్ స్వంత వ్యూహం కూడా కులం గణాంకాలను ప్రతిబింబిస్తోంది. ఆయన ప్రచారం కూడా సంప్రదాయ కుల స్వరంపైనే ఆధారపడుతోంది. ఏ పార్టీకి ఫలితాలు ఎలా వస్తాయో చెప్పలేకపోయినా ఇప్పుడు అనిశ్చితి మాత్రం వెంటాడుతోంది.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**-వాల్మీకి మహర్షికి పూజలు చేసిన ఇరుపార్టీ నాయకులు**





మంత్రాలయం , అక్టోబర్ 7, (శ్రీచక్ర) :నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి నాయకులు డిసి తిమ్మప్ప , బోయ వెంకటేష్, మేకల నరసింహ, వరదరాజులు , పులుకుక్క రాఘవేంద్ర ,ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వారు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం పాత ఊరులో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఒక ప్రత్యేక వాహనంలో వాల్మీకి చిత్రపటాన్ని ఉంచి పూజలు చేసి , అక్కడ నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా మహిళ కలశాల మధ్య ,యువకులు నృత్యాలు మధ్య ఊరేగిస్తు మరల ఆంజనేయస్వామి దేవాలయం వరకు తీసుకువెళ్లారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు చేసిన రాజకీయ పార్టీ నాయకులు:- వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంత్రాలయంలోని పాత ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్న వాల్మీకి విగ్రహానికి మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి , కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి , మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బి. లక్ష్మన్న , మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణరెడ్డి ,వైకాపా మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి , గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య , టిడిపి యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి ,ఎన్. రాజారెడ్డి లు వేరువేరు సమయాలలో వచ్చి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం వారికి వాల్మీకి నాయకులు శాలువా కప్పి , పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

# నగర ప్రగతే మా పథం

<u>రూ.4.33 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన</u>

<u>దశాబ్దాల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం</u>

<u>నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు చర్యలు</u>





కర్నూలు, అక్టోబర్ 7 (శ్రీచక్ర): కర్నూలు నగర ప్రగతే తమ పథమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంగళవారం నగరంలోని వివిధ వార్డుల్లో రూ.4.33 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ కాలనీలో సీసీ రోడ్లు, 13వ వార్డులో బసవా సర్కిల్ వద్ద సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పనులు, 8వ వార్డులో పెద్దపదకాన మైదానం వద్ద మహిళల కమ్యూనిటీ టాయిలెట్, మోతియా హైస్కూల్ వెనుకభాగంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 17వ వార్డు జోహరాపురంలో సీసీ రోడ్ల నిర్మాణం, 18వ వార్డులో పబ్లిక్ టాయిలెట్ పునర్నిర్మాణం, 24, 25వ వార్డులకు సంబంధించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్ పునరుద్ధరణతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో డివైడర్లకు పెయింటింగ్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దశాబ్దాలుగా ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ నిజాయితీగా, కఠినంగా పనిచేస్తున్నారని, దీన్ని ఓర్వలేక కొందరు పనిగట్టుకుని పత్రికల్లో వార్తలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, బాగా పనిచేస్తే ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎగ్జామినేషన్ గ్రౌండ్‌ను పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. పట్టాల పంపిణీలో అనేక నిబంధనలు సడలించి, వేలాది కుటుంబాలకు ప్రయోజనం కలిగించామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులకు కూడా బిల్లులు కూడా చెల్లించామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరిల సహకారంతో నగరాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపి హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి విష్ణుమూర్తి, కార్పొరేటర్లు కైప పద్మలత రెడ్డి, కురబ పరమేష్, జె.రమణమ్మ, డిఈఈ గంగాధర్, క్రిష్ణలత, ఏఈ రాంమోహన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సి ఈ సి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డికి ఘనస్వాగతం...

<u>100 బైక్ లు,50 కార్లు,వందలాది అభిమానులతో భారీ ర్యాలీ...,</u>

<u>విద్యానగర్ లో వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పేర్నాటి కి అపూర్వ స్వాగతం...,</u>



కోట అక్టోబర్ 7 (శ్రీ చక్ర): కోట మండలానికి చెందిన సీనియర్ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి.శ్యాంప్రసాద్ రెడ్డి వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన నేపథ్యంలో తొలిసారిగా తన స్వగ్రామమైన అల్లంపాడుకు రావడంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంగళవారం వైసీపీ నాయకులు దువ్వూరు.సాయికృష్ణా రెడ్డి,పాదర్తి రాధాకృష్ణారెడ్డి,వైసీపీ యువ నాయకులు చిల్లకూరు. సాయిప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు.అనంతరం వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కోట మండలం విద్యానగర్ నుండి కోట పట్టణం మీదుగా అల్లంపాడు వరకు 100 బైక్ లు,50 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.కోట పట్టణంలో గాంధీ బొమ్మ,అంబేద్కర్ విగ్రహం,పొట్టి శ్రీ రాములు వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కోట పట్టణంలోకి శ్యాంప్రసాద్ రెడ్డి రాక తో మహిళలు హారతులు పట్టి టెంకాయలు కొట్టి స్వాగతం పలుకుతూ బాణాసంచా కాల్చుతూ పూల వర్షం కురిపిస్తూ తీన్మార్ తో ఆహ్వానం పలుకుతూ గజమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి విలేఖర్లు తో మాట్లాడుతూ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి,వైసీపీ అధినాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలం నుండి వైయస్సార్ సీపీ నాయకులను నామరూపం లేకుండా చేయాలని దురుద్దేశ్యంతో పాలన సాగిస్తోందని అన్నారు. చేయని తప్పులకు,తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారని అన్నారు. తామంతా సమిష్టిగా వైసీపీ శ్రేణులకు అండగా ఉంటామని మనో ధైర్యాన్నిచ్చారు.దేశంలో ఎక్కడా లేని విధంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని,వీటిని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రైవేటుపరం చేయడాన్ని తప్పుబడుతూ త్వరలో తమ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టనున్నారని, ఈ నిరసన కార్యక్రమాన్ని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.టీడీపీ నాయకులు చిత్తూరుజిల్లా మదనపల్లిలో ఏకంగా కల్తీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేశారని, ప్రతి గ్రామంలో బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోందని విమర్శించారు.ప్రతి వైసిపి నాయకుడికి,కార్యకర్తకి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి, దువ్వూరు. వెంకటరమణారెడ్డి, దువ్వూరు.సాయికృష్ణారెడ్డి,మాజీ జెడ్పిటిసి ఉప్పల.ప్రసాద్ గౌడ్,పాదర్తి రాధాకృష్ణారెడ్డి,వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి, దువ్వూరు.శ్రీనివాసులు రెడ్డి, సునీల్ రెడ్డి,వైసీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ పాముల.సురేంద్ర,ఇన్నమాల వెంకటాద్రి,నర్రమాల రమణయ్య, షేక్ బాష,షేక్ మొయిన్ బాష, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళలు,వైసీపీ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



తిరుపతి,అక్టోబర్ 07(శ్రీచక్ర):మంగళవారం ఉదయం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా, తిరుపతి స్విమ్స్ సర్కిల్‌లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. "వాల్మీకి మహర్షి జీవిత మార్గం-తపస్సు,ధర్మం,రచనా సంపద-సమాజానికి ఆదర్శప్రాయమైనదని అన్నారు.ఆయన రచించిన రామాయణం భారతీయ సాంస్కృతిక వారసత్వానికి మూలాధారంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖల సిబ్బంది,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా దుస్తులు వితరణ



వరదయ్యపాలెం,అక్టోబర్ 07(శ్రీచక్ర):డివిజన స్థాయి జోనల్ పోటీలకు వెళ్ళనున్న పాండూరు హై స్కూల్ విద్యార్థులకు, పాఠశాల పూర్వ విద్యార్థి,సిద్దేశ్వరపురం కు చెందిన తులసయ్య క్రీడా దుస్తులను వితరణగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని సుబ్రమణ్యం, ఎంపీటీసీ సామర్ల హరి భువనేశ్వరి,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్,ఫిజికల్ డైరెక్టర్ సరళ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థులకు క్రీడాదుస్తులు అందించినసిద్దలయ్యనుగ్రామస్థులు అభినందించారు.

# రోడ్ ప్రమాదములో యువకుడు మృతి



కోటవురట్ల, అక్టోబర్ 07(శ్రీ చక్ర ): కోటవురట్ల మండలం జల్లూరు తంగేడు మధ్యలో ఒక యువకుడు రోలుగుంట మండలం కొమ్మురవోలు గ్రామానికి చెందిన కోడి ప్రసాదు తండ్రి రాజబాబు(35)కొమరవోలు గ్రామం నుండి సెప్టెంబర్ 20ఉదయం 10 గంటలకుబయలుదేరి ఎస్.రాయవరం మండలంలో పాటలు పాడుతూ ప్యాడ్స్ వాయించు నిమిత్తం బయలుదేరి వెళ్లి సాయంత్రం తన ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలోకు తను స్కూటీకి జల్లూరు ఎండపల్లి మధ్యలో బ్రిడ్జి దాటిన తర్వాత బండికి అడ్డంగా ఒక కుక్క రాగా దాన్ని తప్పించబోయి సదర్ ప్రసాద్ బండితో రోడ్డుమీద పడిపోయి తలకు బలమైన గాయాలు మరియు చిన్న చిన్న రగుడు గాయాలు తగలగా సదరు వ్యక్తి స్పృహ కోల్పోయి 108 లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యం కొరకు విశాఖపట్నం కెజిహెచ్ కు తరలించారు.అక్టోబర్ 6న సాయంత్రం మూడున్నర గంటల సమయంలో కేజీహెచ్ లొ చనిపోయినందున కోటవురట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రమేష్ కి తన తల్లి కోడి పెద్దబుల్లి కొమరోలు గ్రామం రోలుగుంట మండలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విశాఖపట్నం కెజిహెచ్ లో అక్టోబర్ 07 న పంచనామా జరిపించి శవమును బంధువులకు అప్పగించడమైనద ని చెప్పారు.



## రామాయణము వాల్మీకి మహర్షి సమకాలీన జీవిత చరిత్ర

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**
**టి. సోమల గూడూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



నందవరం, అక్టోబర్ 7 (శ్రీచక్ర): శ్రీమద్రామాయణం వాల్మీకి మహర్షి సమకాలీన జీవిత చరిత్రని, స్వయంగా సీతారాముల ఆదర్శ ప్రేమమయమైన జీవితాన్ని దర్శించిన ఒక మహా ఋషిపుంగవుడం వాల్మీకి అని, ఇంతటి గొప్ప కవి ప్రపంచంలో ఎక్కడా కానరాదని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో నందవరం మండలం, సోమలగూడూరు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నృశింహస్వామి దేవస్థానంనందు ఐదురోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీమద్రామాయణంలోని ఒదర్యాన్ని వివరించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, ధార్మిక ప్రవచకులు సి.తులశమ్మ చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కె.రుక్మాంగధరెడ్డి, కే ఆనంద రెడ్డి, గ్రామ సర్పంచ్ యం.గోవిందు, ఆలయ ధర్మకర్త తెలుగు వీరేష్, టి.లక్ష్మన్న, శ్రీనివాసులు, టి గోపాల్, టి రామచంద్ర, టి నాగేష్, బుడ్డ గోకారి, రామలింగప్ప, తిక్కయ్య పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్ర మోది పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, అక్టోబర్ 7 (శ్రీచక్ర): ఈ నెల 16న భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోది శ్రీశైలం, కర్నూలుకు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సంధర్బంగా మంగళవారం ఓర్వకల్లు మండలం, నన్నూరు రాగమయూరి లో బహిరంగ సభ, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్స్, హెలిప్యాడ్ ఏర్పాట్ల ను పరిశీలించారు. బహిరంగసభకు కర్నూలు, నంద్యాల జిల్లాలోని నలుమూలల నుండి వచ్చే రూట్లను స్వయంగా పరిశీలించారు. జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు , సలహాలు చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కూలంకషంగా ఇతర అధికారులతో చర్చించారు. ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ గారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , కర్నూలు ఆర్ డిఓ సందీప్ కుమార్ , డిఎస్పీలు , సిఐలు , ఎస్సైలు, ఇంటెలిజెన్స్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నూతన బీసీ గురుకులాల ఏర్పాటు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**ఉన్నత విద్య చదవే బీసీ విద్యార్థులకు ప్రభుత్వం భరోసా**
**పావలా వడ్డీతో విద్యా రుణాలిస్తాం**
**వాల్మీకులను ఎస్టీలో చేరుస్తాం... : మంత్రి సవిత**
**కర్నూలులో ఘనంగా వాల్మీకి రాష్ట్రస్థాయి జయంత్యోత్సవం**









కర్నూలు, అక్టోబర్ 07 (శ్రీచక్ర): రాష్ట్రంలో మరిన్ని నూతన బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెనుకబడిన తరగతుల విద్యకు కూటమి అధిక ప్రాధాన్యమిస్తోంది, దీనిలో భాగంగా బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం పావలా వడ్డీకే విద్యా రుణాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. వాల్మీకులకు ఎస్టీలో చేర్చేలా కృషి చేస్తామని మంత్రి సవిత ప్రకటించారు. మంగళవారం మహర్షి వాల్మీకి జయంత్యోత్సవాన్ని స్థానిక కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజల్వన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వాల్మీకి రామాయణం రచించి సమాజానికి సన్మార్గాన్ని చూపుతోందన్నారు. వాల్మీకి మహర్షి వాల్మీకులకు మాత్రమే సొంతం కాదని ప్రపంచానికే సొంతమన్నారు. వాల్మీకి రామాయణం ప్రపంచ ప్రఖ్యాతగాంచిందన్నారు. రామాయణం కేవలం మత గ్రంథం మాత్రమే కాదని కుటుంబ విలువలు, నైతిక విలువలు బోధిస్తూ, సమాజ నిర్మాణానికి దిక్సూచిగా పనిచేస్తోందని అన్నారు. భార్యాభర్తలు, అన్న దమ్ముల మధ్య సఖ్యత గురించి, రాజ్య పరిపాలన ఎలా చేయాలో రామాయణం చదివితే చాలని విదేశీయులు సైతం భావిస్తుంటారన్నారు. ×వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తాంవాల్మీకుల అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడితోనే సాధ్యమని మంత్రి సవిత స్పష్టంచేశారు. వాల్మీకులను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధే టీడీపీ ధ్యేయమన్నారు. ఎందరో వాల్మీకి సామాజిక వర్గ నేతలకు మంత్రిగా ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఇతర ప్రజాప్రతినిధులుగా సీఎం చంద్రబాబునాయుడు అవకాశమిచ్చారన్నారు. రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించేలా 2014-19లో సీఎం చంద్రబాబు శాశ్వత జీవో తీసుకొచ్చారన్నారు. సత్యపాల్ కమిటీ నివేదిక మేరకు 2014-19 మధ్య వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. వాల్మీకులను ఎస్టీల్లో చేర్చేలా కృషి చేస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. ×మరిన్ని బీసీ గురుకులాల ఏర్పాటుబీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో మరిన్ని బీసీ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులకు పావలా వడ్డీకే విద్యా రుణాలు అందజేయనున్నామన్నారు. ఇందుకు ప్రభుత్వమే బ్యాంకు గ్యారంటీగా ఉంటుందన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ పొందిన బీసీ అభ్యర్థులు 250 మంది వరకూ టీచర్లగా నియమితులయ్యారన్నారు. ×బీసీలను వ్యాపారులుగా చేయడమే లక్ష్యంప్రతి బీసీ ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలలోనూ, మెగా డిఎస్సీలోనూ, జీఎస్టీలోనూ ఎక్కువ లబ్ధి చేకూరింది బీసీలకేనన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు బస్తిపాటి నాగరాజు, అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కార్పొరేషన్ చైర్మన్లు దేవేంద్రప్ప, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలి

**విధి నిర్వహణలో స్పష్టత తో పని చేయాలి**
**ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్**
**ఆయా జిల్లా అధికారులకు కేటాయించిన విధులను పొరపాట్లకు తావివ్వకుండా సక్రమంగా నిర్వర్తించాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



కర్నూలు, అక్టోబర్ 07 (శ్రీచక్ర): జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ ఆదేశించారు.మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, విధులు కేటాయించిన అధికారులతో స్పెషల్ ఆఫీసర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి కార్యక్రమం నిర్వహించేందుకు రాష్ట్రస్థాయి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. వీరంతా గతంలో ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమాల విధులను నిర్వర్తించిన వారన్నారు.. జిల్లాస్థాయిలో జిల్లా అధికారులకు విధులు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.. ఈ మేరకు రాష్ట్రస్థాయి అధికారులతో జిల్లా అధికారులు మాట్లాడి, కోఆర్డినేట్ చేసుకుని విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. విధుల నిర్వహణలో స్పష్టత కలిగి ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఆయా ఏర్పాట్లకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులతో మాట్లాడారు. పార్కింగ్ కు సంబంధించి 11 ప్రదేశాలు ఏర్పాటు చేశామని, ఇందుకోసం వివిధ శాఖల అధికారులను ఇన్చార్జిలుగా నియమించామని, వివిధ జిల్లాల నుండి తెప్పించిన జెసిబి లతో ఈ ప్రాంతాల్లో త్వరితగతిన లెవెలింగ్, బుష్ క్లియరెన్స్ వంటి పనులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిఐపి లకు, వీఐపీలకు గ్రీన్ రూమ్ ఏర్పాట్లను చూడాలని జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు.పబ్లిక్ మీటింగ్ దగ్గర చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తదితర వీఐపీలకు కాన్వాయ్ వాహనాలను ఏర్పాటు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిటిసి ని ఆదేశించారు. అలాగే ప్రజల కోసం బస్సుల ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు.. సేఫ్ రూమ్, స్పెషలిస్ట్ డాక్టర్స్, మెడికల్ టీమ్స్, అంబులెన్స్ తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ సూపరింటెన్డెంట్, డిఎంహెచ్వో ను ఆదేశించారు.సభకు హాజరయ్యే ప్రజలకు తాగునీరు, భోజన వసతి, పారిశుధ్యం, హెలిప్యాడ్ ల నిర్మాణం, విద్యుత్ సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు, కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, హౌసింగ్ పీడీ చిరంజీవి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్వో శాంతి కళ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి డిపిఓ భాస్కర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, డిటిసి శాంతకుమారి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం, సాయంత్రం జిల్లా కలెక్టర్ నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ కు వెళ్లి అక్కడ ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లను, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు

# వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించిన నాడే వాల్మీకులకు నిజమైన పండుగ

**-వాల్మీకి జయంతి వేడుకల్లో.. రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ.**
**జనసేన పార్టీ ఇంచార్జ్, మంత్రాలయం నియోజకవర్గం.రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఏపీ బీసీ జాతీయ సంక్షేమ సంఘం**





మంత్రాలయం, అక్టోబర్ 7,(శ్రీచక్ర) :వాల్మీకులను ఎస్టీలుగా గుర్తినప్పుడే వాల్మీకులకు నిజమైన పండుగ అని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్, ఏపీ బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి లక్ష్మన్న అన్నారు. మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా బస్టాండ్ సమీపంలో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో కూడా వాల్మీకి జయంతి వేడుకలను అన్ని కలెక్టర్ ఆఫీసులలో ప్రభుత్వమే నిర్వహించేటట్లు జీవో పాస్ చేయడం జరిగింది. మాకంటే ముందు తరం వారు కూడా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని పోరాటం చేశారు. మేము కూడా గత 40 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు నుంచి కూడా అనేక ఉద్యమాలు, వాల్మీకి/ బోయ సింహ గర్జన లు, వాల్మీకి మహాసభ లు, వాల్మీకి బోయల చైతన్య సభ లు ఉమ్మడి రాష్ట్రంలో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి బోయలను చైతన్యవంతులు చేశాము. అందులో భాగంగానే గ్రామ గ్రామాన వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టలు, వాల్మీకి జయంతి కార్యక్రమాలు ఘనంగా జరుపుకుంటున్నాం. 2019 ఎన్నికలలో సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు సభలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో అసెంబ్లీ సమావేశాలలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తున్నట్లు బిల్ పాస్ చేసి కేంద్రానికి సిఫారసు చేయడం జరిగింది. 2019 ఎన్నికలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ఆదోని సభలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేటట్లు కేంద్రంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ప్రస్తుతానికికేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ వుంది కనుక ఇప్పుడు వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించుటకు రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ వాల్మీకుల ఎస్ టి బిల్లు పాస్ చేయడానికి చాలా సులువు అవుతుంది. రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ సమావేశపరిచి, లేదా అసెంబ్లీలో చర్చించి వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు పాస్ చేసి మరొకసారి కేంద్రానికి పంపాలని రాష్ట్ర వాల్మీకి బోయల తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. లేదా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో వాల్మీకి బోయల ఎస్ టి బిల్లు గురించి చర్చించి కేంద్రంలో వాల్మీకుల బోయల ఎస్టీ బిల్లు పాస్ అయ్యేటట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు బివి రవిచంద్ర, సింగల్ విండో డైరెక్టర్ డిసి తిమ్మప్ప, జి వెంకటేష్, వన్నూరి, జి సుంకప్ప, రాగన్న, వరప్రసాద్, ఎంపీటీసీ వెంకటేష్, కాశీ, అడవిరాగు ముఖ్య నాయకులు, వాల్మీకి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగులాపల్లి పీఏసీఎస్‌లో సంఘ సభ్యులకు డివిడెండ్లు పంపిణీ

**ఎమ్మెల్యే విజయకుమార్ చేతులమీదుగా సంఘ సభ్యులకు, రైతులకు డివిడెండ్లు అందజేత**





యలమచిలీ, అక్టోబర్ 07(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గమునగపాక,.. మండలం..ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘాలు(పీఏసీఎస్)ల ద్వారా రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయంగా ఆయా సంఘాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. ఈ మేరకు మండలంలో నాగులాపల్లి పీఏసీఎస్ లో గల సంఘ సభ్యులకు డివిడెండ్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయకుమార్ చేతులమీదుగా సంఘ సభ్యులకు, రైతులకు డివిడెండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ నాగులాపల్లి పీఏసీఎస్ లో గల 3655 మంది సభ్యులకు వారి షేర్ధనంలో 15శాతం చొప్పున డివిడెండ్ల కింద మొత్తం 6 లక్షల 60వేల రూపాయలను అందజేయడం అభినందనీయమన్నారు. అలాగే ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించి జీఎస్టీ ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దీనిపై ప్రతీ రైతు అవగాహన కల్పించుకొని వినియోగించుకోవాలన్నారు. రైతులకు ఉపయోగపడే అన్నిరకాల పనిముట్లు, యంత్రాలు, పరికరాలపై 12శాతం నుంచి 5శాతంకు జీఎస్టీ తగ్గించారని, దీనివలన ప్రతీరైతుకు మేలు చేకూరుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ లు రాష్ట్రంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారని, ముఖ్యంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని విజయకుమార్ పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ యల్లపు వెంకట భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సుందరపు శ్రీనివాసరావు, కొంతం పార్వతీ జగదీశ్వరరావు, సంఘ సీఈవో మళ్ల స్వామి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, బీజేపీ మండల నాయకులు మళ్ల కాశేశ్వరరావు, మునగపాక పీఏసీఎస్ చైర్మన్ విల్లూరి నూకనర్సింగరావు, దాడి ముసలినాయుడు, నీటి సంఘం అధ్యక్షులు దొడ్డి వీరవెంకటరావు, జేకే నాయుడు, సుందరపు ధనలక్ష్మి, హైస్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నూకాలయ్య, పెతకంశెట్టి రాజునాయుడు, దొడ్డి శివ, సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు జనసేన యువనేత నాగేంద్ర 54 బస్తాలు రైస్ వితరణ

**కాజులూరులో అయ్యప్ప దీక్ష భూనిన స్వాములకు విరాళం భిక్ష కోసం డిఎన్ఎఫ్ ద్వారా75 వేల విలువ చేసే రైస్ అందజేత**





కాజులూరు, అక్టోబర్ 7( శ్రీచక్ర) జనసేసేన యువనేత , బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు దేగల నాగేంద్ర (ఎన్నారై )తాను స్థాపించిన దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) ద్వారా అయ్యప్ప దీక్ష భూనిన స్వాములకు భిక్ష కోసం 54 బస్తాలు రైస్ ని విరాళంగా అందజేశారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రమైన కాజులూరులో 40 రోజులపాటు అయ్యప్ప మాల ధరించిన స్వాములకు నిత్యం బిక్ష చేసేందుకు నాగేంద్ర తనవంతుగా 75 వేల రూపాయలు విలువ చేసే 25 కేజీలు గల 54 పేకట్లు డిఎన్ఎఫ్ ద్వారా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. భక్తి, విశ్వాసం, ప్రేమతో నిండిన మనిషిగా అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న స్వాములకి నాగేంద్ర అందజేశారు. నాగేంద్ర చేసిన ఈ వితరణ చిన్న విరాళం కాదని ,ఇది స్వామి ఆశీర్వాదానికి, భక్తి శక్తికి, ఆధ్యాత్మిక ప్రేమకు ప్రతీకగా స్వాముల సేవకు ఆయన ఈవిధంగా చేసిన వితరణ పలువురుకి మార్గదర్శకం కాగలదని, నాగేంద్రకి ఆస్వామి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలిని ఇలాంటి కార్యక్రమాలలకు నాగేంద్ర భవిష్యత్తులో ఇంకెన్నో సహాయసహకారాలు చేయాలని ఆశక్తి నాగేంద్రకు భగవంతుడు చేకూర్చాలని మనస్ఫూర్తితో కోరుకుంటున్నట్లు ఇప్పటికే ఆయన ద్వారా సహాయం పొందిన వారితోపాటు ఆయన అభిమానులు, నియోజకవర్గంలో ప్రజలు కోరుతున్నారు.

# 12మంది బాధితులకు 12 చెక్కులు 5 లక్షల 35000 రూపాయలు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





అచ్చుతాపురం, అక్టోబర్ 07(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా.. ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతపురం మండలం ఎమ్మెల్యే ఛాంబర్లో ఏర్పాటుచేసిన 12 బాధితులకు 12 చెక్కులు 5 లక్షల 35000 రూపాయలు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం విజయకుమార్ మాట్లాడుతూ పేదప్రజలు కష్టాలు జెనవానిలో తెలిపిన వెంటనే సంబంధిత అధికారితో సమస్యలు తీరుస్తూ,నిరంతరం అందరి శ్రేయస్సుకోరేది కూటమి ప్రభుత్వం అని విజయకుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 2 నుండి 8 వరకు వన్యప్రాణిసంరక్షణ వారోత్సవాలు


కోటవురట్ల, అక్టోబర్ 07(శ్రీ చక్ర):అక్టోబరు 2 నుండి 8 వరకు వన్యప్రాణిసంరక్షణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం కోటవురట్ల మండలం కైలాసపట్నంలో పి.వివేకానందరావు ఎఫ్.ఎస్. ఓ.కోటవురట్ల వారి ఆధ్వర్యంలో కోటవురట్ల సెక్షన్ సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



# కూటమి ప్రభుత్వ హయాంలోనే బీసీలకు పెద్ద పీట

**– మంత్రి సుభాష్.మంత్రి సుభాష్ సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సుభాష్**






రామచంద్రపురం, అక్టోబర్ 7( శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని ఆదివారపు పేటకు చెందిన వైసీపీ ఎంపీటీసీ, గ్రామ కన్వీనర్, ఇతర వైస్సార్సీపీ నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. వీరందరినీ మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో ఆదివారపుపేట వైసిపి ఎంపీటీసీ బల్ల సుధాకర్ రావు, గ్రామ కన్వీనర్ అల్లక భాస్కరరావు, పంచాయతీ వార్డు మెంబర్ యర్రా సత్తిబాబు, పిచ్చుక వీరభద్రరావు, మచ్చ వెంకటేశులు, ఉప్పు గంగాధరం, నక్కిన చంద్రరావు, ఏడెళ్ల శ్రీను, వరప్రసాద్ తో పాటు 20 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి ప్రభుత్వంపై, మంత్రి సుభాష్ నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై వైసిపి పార్టీని వీడి తెలుగుదేశంలో చేరామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళలో జరుగుతుందని విశ్వసించి, సీఎం చంద్రబాబుపై అపారమైన నమ్మకంతో పార్టీలోకి రావడం సంతోషకరమన్నారు. ఆదివారపుపేటలో ఉన్న చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నా మన్నారు. గత వైసిపి ప్రభుత్వం బీసీల నడ్డి విరిచిందని వారికోసం ఉద్దేశించిన ఆదరణ పథకాన్ని ఎత్తివేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని తిరిగి పునః ప్రారంభించా మన్నారు. బీసీలకు సంబంధించిన అన్ని పథకాలు ఎత్తివేసి వైసిపి అత్యంత హేయంగా పాలించిందన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా ఉండి, వారి అభివృద్ధికి పెద్దపీట వేసి వేశామన్నారు. హామీల్లో భాగంగా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి రూ. 25 వేలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చందకన్న బాబులు, కొండా పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తల కుటుంబాలకు టిడిపి భరోసా

**మృతి చెందిన టిడిపి కుటుంబ సభ్యునికి రూ. 5 లక్షల బీమా అందజేత మంత్రి సుభాష్ చేతుల మీదుగా చెక్కు అందజేత**



రామచంద్రపురం, అక్టోబర్ 7( శ్రీచక్ర)రామచంద్రపురంకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇటీవల అకాల మరణం చెందిన పవన్ సాయి కుమార్ సిద్ధనాటి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మంజూరైన రూ. 5 లక్షల చెక్కును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యకర్తల సంక్షేమం కోసం దేశంలో ఏ పార్టీ అందించని విధంగా రూ. 5 లక్షల భీమాను తెలుగుదేశం పార్టీ అందిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా తెలుగుదేశం పార్టీ కు రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదయ్యాయి అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను ఏనాడు విస్మరించబోమని, మృతి చెందిన వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధతో ఇన్సూరెన్స్ బీమాను అమలు చేస్తున్న మంత్రి నారా లోకేష్ కృషి, కార్యకర్తల పట్ల ఉన్న అంకితభావం అభినందనీయం అన్నారు. చెక్కు అందించిన అనంతరం ఆ కుటుంబానికి ఓదార్పు చెప్పి, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మంత్రి సుభాష్ వెంట ఆయన తండ్రి సత్యం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి సిపిఎండి వెంకన్న జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డిమాండ్





దేవరపల్లి, అక్టోబర్ 07(శ్రీ చక్ర):దేవరాపల్లి,కృష్ణారాయుడుపేట కాలుపై ఉన్న బ్రిడ్జి నిర్మాణం పనులు వెంటనే చేపట్టి ప్రయాణికులు సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. మంగళవారం క్రిష్ణా రాయుడుపేట వద్ద బ్రిడ్జిని పరిశీలించి దేవరాపల్లి ఆర్ టి సి కాంప్లెక్స్ లో ప్రయాణికులతో కలిసి నిర్సనతెలిపారు. అనంతరం అయిన మాట్లాడారు క్రిష్ణారాయుడుపేట సమీపంలో బ్రిడ్జి డామేజ్ అయ్యి,ఆర్టీసీ బస్సులు అక్కడే ఆగిపోతున్నందున,దేవరాపల్లి నుండి వైజాగ్ వయా కొత్తవలస మీదుగా వెళ్లే ప్రయాణికులు,రోజు వారి పనులు పై కోత్తవలస విశాఖపట్టణం వెళ్లే ,బస్సులు కాలువ వద్ద ఆగి. పోవుట వలన అక్కడి నుండి ఆనందపురం, వయా మీదుగా వైజాగ్ వెళ్లే వారు, ఆనందపురం నుండి బ్రిడ్జి వరకు రాను, ఫోన్ ఆటో ఖర్చులు ఒక్కొక్కరికి 60 రూపాయలు అవు తున్నాయని ఈ ఖర్చులు రోజు స్కూల్ కు వెళ్ళే విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులకు పెను భారంగామారుతున్నారని,దీనివలన విద్యార్థి,నివిద్యార్థులు,రోజువారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. ఈ బ్రిడ్జి మీదుగా ఆర్టీసీ బస్సులు రాక పోకలు ఆగి పోయి సుమారు మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నీమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై ఇప్పటికే అనేక సార్లు ప్రజాసంఘాలు ఆందోళన చేసిన పలితంగా కె కోటపాడు ఆర్ అండ్ బి ఏ ఈ ఇది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించినదని దీనికి టెండర్ కూడా పిలిచారని టెండర్ ఐడి నెంబర్. 849046. టెండర్ నెంబర్ 18/25-26/ఏ ఈ 01/10/25 ఎస్టిమేషన్ వాల్యూ 91 లక్షలు వేసామని, కాంట్రాక్టర్లు లెవరూ రా లేదని చెప్పడం సిగ్గుచేటని తెలిపారు.కాంట్రాక్టర్లు పనులు చేయడానికి రావడం లేదని చెప్పడం అంటే ఈప్రభుత్వం పట్ల ఎంత నమ్మకం ఉందో అర్ధమౌతుందని తెలిపారు.ఇప్పటికే కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన పనులకు కోట్లాది రూపాయలు బిల్లులు చెల్లించక పోవడంతో కాంట్రాక్టర్లు హత్మ హత్యలకు పాల్పుడుతున్నారని బార్యలు పుస్తులు తాడులు తాకట్టు పెట్టి పనులు చేసారని తెలిపారు. ఇప్పుడు ఈపనులు చేస్తే బిల్లులు ఎక్కడ చెల్లించ రెమోనని కాంట్రాక్టర్లు ముందుకు రావడం లెదన్నారు. అందువలన ప్రభుత్వమే ఈబ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి, ప్రజలు కష్టాలను తీర్చాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# అక్టోబర్ 09న మాజీ ముఖ్యమంత్రి వస్తున్న సందర్బంగా నాయకులు,కార్యకర్తలు కార్యక్రమం విజయవంతం చేయాలి-బూరె బాబురావు

దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి, అక్టోబర్ 07(శ్రీ చక్ర): 09-10-2025 గురువారంన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోరకు కూటమి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పరిపాలనలో పేదవాడికి వైద్యం,విద్య అందకుండా వారి తాబేదారులకి పి.పి.పి విధానంలో రాష్ట్రంలో ఉన్న కొన్ని మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేసి కట్టబెట్టి ప్రజలు రక్తం పీల్చుకుతినే పరిస్థితిల్లో ప్రజలఅందరికి మద్దతుగా ప్రజల తరుపున పోరాటం కోరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నం దగ్గర భీమబోయినపాలెంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ సందర్శన చేయటకు వస్తున్న సందర్బంలో ప్రజలుఅందరూ జగన్ మోహన్ రెడ్డి గారికి మద్దత్తుగా ప్రజలు హక్కులు కాపాడుకొనుటకు ద్యేయంగా దేవరాపల్లి మండలంలో ఉన్న మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు,మండల పరిషత్ ఉపాధ్యక్షులు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు,సర్పంచులు, ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ కోపరేటివ్ అధ్యక్షులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలి అని వినయ పూర్వకంగా కోరుకుంటున్నాము.




# న్యాయవాదులు విధుల బహిష్కరణ, నిరసన



రామచంద్రపురం, అక్టోబర్ 7( శ్రీచక్ర)భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈమేరకు మంగళవారం గోపాలరావు మాట్లాడుతూ భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ అతి పవిత్రమైన సర్వోన్నత ఉన్నత స్థాయిన్యాయ వ్యవస్థని రాజ్యాంగ వ్యవస్థకు రక్షకుడని అటువంటి అధిపతిపై రాకేష్ కిషోర్ అనే న్యాయవాది దాడికి యత్నించడం చాలా విచారకరమని ఆ దాడిని ఖండిస్తున్నామని అన్నారు. అతన్ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి వెంటనే సస్పెండ్ చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి, జాయింట్ సెక్రటరీలు పి.జానకి, ఎన్. శేషు కుమార్, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాసు, సీనియర్ న్యాయవాదులు ఆర్. ఆర్. కె, కొండేపూడి భరత్ కుమార్, లఖాన్ పద్మ కమల కుమారి, కె వి వి సత్యనారాయణ, సూరంపూడి గంగాధరం, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ములకల శ్రీహరి, దొమ్మాలపాటి సత్యనారాయణ, బొడ్డ పాటి సురేష్ కుమార్, ఎస్. బి ఎస్ కుమార్ స్వామి,కాకినాడ శ్రీనివాస్ రావు, జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు,మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు లారీలు పట్టివేత....






జీలుగుమిల్లి సెప్టెంబరు 7(శ్రీచక్ర)కొవ్వూరు సమీపం లోని ఇసుక ర్యాంప్ ల నుంచి అక్రమంగా తెలంగాణ కు ఇసుక తరలిస్తున్న ఐదు లారీలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వి. క్రాంతి కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జీలుగుమిల్లి సరిహద్దు సమీపంలో వాహన సిబ్బంది తో వాహన తనిఖీలు చేస్తుండగా కొవ్వూరు సమీపం లోని ఇసుక ర్యాంప్ ల నుంచి లోడ్ చేసుకొని తెలంగాణ రాష్ట్రానికి వెళ్తుండగా మార్గ మధ్యలో పట్టుకొని లారీ లను స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఐదు లారీ లను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు

### "వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవతా విలువలకు నిత్య స్ఫూర్తి" ? జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్?జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

అనకాపల్లి, అక్టోబర్ 07(శ్రీ చక్ర):వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ద్వారా మానవతా విలువలు, ఉన్నతమైన ఆదర్శ భావాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అవలంబించుకోవాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆకాంక్షించారు.జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్పీ "వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవజాతికి మధురమైన మార్గదర్శి కావ్యం. యుగాలు గడిచినా కూడా సమాజానికి ఆదర్శంగా నిలిచే విలువలను అందించింది. మనం ఆయన బోధనలను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన మానవత్వం వికసిస్తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, నర్సీపట్నం సబ్‌డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యరావు, లక్ష్మి, అలాగే కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాపాయిపాలెం పంట పొలాల్లో వరి ఎండిపోవడంతో రైతులు ఆందోళన

వేటపాలెం అక్టోబర్ 7( వేటపాలెం మండలం పాపాయిపాలెం పంచాయతీ పరిధిలో మంగళవారం రైతుల పంట పొలాలను పరిశీలించన వైఎస్ఆర్సిపి అయితే విభాగ అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి . పంట పొలాల గురించి రైతులు తెలిపిన వివరాల ప్రకారం, నెల క్రితం అందరూ వరి ఎండబెట్టినప్పటికీ, ఆ పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు దున్ని, దూర ప్రాంతాల నుండి వరి నారు తెచ్చుకొని మళ్లీ నాటు వేసినా, రెండోసారి కూడా పైరు ఎండిపోతుండటంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు చెప్పినట్లుగా, పొలాలకు అందిస్తున్న నీటి వలన పంట ఎండిపోతుందా, లేదా భూమి స్వరూపంలో ఏదైనా లోపం ఉన్నదా అన్నది వారికి అర్థం కావడంలేదు. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని,



వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే ఆ ప్రాంత పంట పొలాలను పరిశీలించి, పరీక్షలు నిర్వహించి, సమస్యకు కారణాలను నిర్ధారించి రైతులకు తగిన సూచనలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల వైయస్సార్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి దేవసహాయము, అలాగే పలువురు రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల పురోగతికి అధికారుల గ్రామ పర్యటన సంతోషదాయకం - ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

బాపట్ల అక్టోబర్ 7( )బాపట్లలోని ఎక్స్టెన్షన్ ట్రైనింగ్ సెంటర్‌లో పలు ప్రభుత్వ శాఖల అధికారులకు జరుగుతున్న శిక్షణా తరగతులలో భాగంగా, మంగళవారం సుమారు ఇరవై మంది అధికారులు నల్లమోతువారి పాలెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో అమలవుతున్న మంచినీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వివరాలను రికార్డు చేయడం సంతోషదాయకమని నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. తరువాత జరిగిన సభలో మాట్లాడుతూ, "గ్రామంలో మంచి నీటి చెరువు లేకపోవడంతో సుమారు మూడు కిలోమీటర్ల దూరం నుండి వాటర్ ట్యాంక్ ద్వారా గ్రామస్తులకు నీరు సరఫరా చేయడం చాలా



ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం ఒక్కటే వాటర్ ట్యాంక్ ఉండటంతో ప్రతిరోజూ నీటి సరఫరా కష్టతరంగా ఉంది" అని ఆయన తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, గ్రామానికి ప్రభుత్వం ద్వారా ఒక మంచి నీటి చెరువు ఏర్పాటు చేయడంతో పాటు రెండవ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తాండ్ర సాంబశివరావు మరియు అధికారులు కలిసి గ్రామంలోని వాటర్ ట్యాంక్, నీటి సరఫరా విధానం, మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అలాగే, రచ్చబండ కార్యక్రమాన్ని కూడా ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలతో కలిసి అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాసరావు, ఏఈ,మంజూర్ బాషా, సెక్రటరీ షేక్ షాహిన్, టీడీపీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జి మునిపల్లె చిన్నా, జనసేన నాయకులు గరిగంటి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేదరమెట్ల పంచాయతీకి మూడు అవార్డులు

## స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన మేదరమెట్ల గ్రామం

కొరిశపాడు, అక్టోబర్ 7 బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామ పంచాయతీ రాష్ట్రస్థాయి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అవార్డ్స్ ? 2025 కార్యక్రమంలో విశిష్టమైన గుర్తింపును సాధించింది. స్వచ్ఛత, హరితహారము, గ్రామ అభివృద్ధి వంటి విభాగాలలో చేసిన కృషికి గుర్తింపుగా మేదరమెట్ల పంచాయతీకి మొత్తం మూడు అవార్డులు లభించాయి. రాష్ట్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించిన ఈ అవార్డు కార్యక్రమంలో, బాపట్ల జిల్లా తరపున కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్, ఎం.పీ.డీ.ఓ రాజ్యలక్ష్మి లకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ? "మేదరమెట్ల పంచాయతీ స్వచ్ఛ గ్రామంగా నిలవడం గర్వకారణం. గ్రామ ప్రజల సక్రియ భాగస్వామ్యంతో, అధికారుల కృషితో ఈ ఫలితం సాధ్యమైంది. స్వచ్ఛతలో మాత్రమే




కాకుండా, పర్యావరణ పరిరక్షణలోనూ ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలి" అని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మేదరమెట్ల పంచాయతీ గ్రామంలో క్రమబద్ధమైన చెత్త సేకరణ, పునర్వినియోగ పద్ధతులు, వర్షపు నీటి సంరక్షణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయబడ్డాయి. ప్రతి ఇంటికి తాగునీరు, శుభ్రమైన రోడ్లు, పారిశుధ్య సౌకర్యాలు అందించడంలో గ్రామ పంచాయతీ ముందంజలో ఉందని పేర్కొన్నారు. గ్రామంలో యువత, మహిళా సంఘాలు, విద్యార్థులు కలిసి గ్రామం పరిశుభ్రతకు తోడ్పడటం కూడా ఈ విజయానికి ప్రధాన కారణమని అధికారులు తెలిపారు. సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో "ఇలాంటివి ఇతర గ్రామాలకు కూడా ప్రేరణగా నిలుస్తాయి. స్వచ్ఛ గ్రామం ? ఆరోగ్య రాష్ట్రం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# షణ్ముఖ సాయి వెంకట్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

పొన్నూరు అక్టోబర్ 7( )పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ కోడూరు చైల్డ్ హోమ్ లో పుట్టినరోజు వేడుకల సందర్భంగా ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెలగం గణేష్ కుమారుడు, వెలగం షణ్ముఖ సాయి వెంకట్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారుల కోసం రుచికరమైన భోజనం అందించడం జరిగింది. అదనంగా, పిల్లలకు అవసరమైన రైస్ కుక్కర్, లేడీస్ కోసం వస్తువులు, అలాగే కేక్, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్, కార్యదర్శి గుడివాడ పవన్, ట్రెజరరీ చిలకపాటి సింహాద్రి, జాహ్నవి మేఘనాథ్, మరియు చైల్డ్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు. రక్తదానంలో భాగం కావాలనుకునేవారు ఈ నెంబర్ 8333089722 అందుబాటులో కలదని తెలిపారు.



# చీరాల జనసేన నాయకులు జిల్లా అధ్యక్షుడు రియాజ్ తో సమావేశం



చీరాల అక్టోబర్ 7( రాల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గత రెండు రోజులుగా నియోజకవర్గంలో సృష్టమైన గందరగోళ పరిస్థితుల గురించి వారు అధ్యక్షుడి దృష్టికి తీసుకెచ్చారు. జిల్లా అధ్యక్షుడు, పార్టీకి ప్రతీ సభ్యుడు కలిసి పని చేయాలని, నియోజకవర్గ ఇన్చార్జి నియామకం పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని, గత కమిటీలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. అదనంగా, ఇటీవల కొందరు చేసిన వ్యాఖ్యలను తగిన రీతిలో పరిష్కరించారని తెలిపారు.అతను పార్టీ కోసం గతం లో చేసిన విధంగా, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీని బలోపేతం చేయాలని, ఎన్డీఏ కూటమి ఐక్యతను సుస్థిరం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి తోట రాజశేఖర్, వేటపాలెం మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, పట్టణ నాయకులు అనుమకొండ కిషోర్ పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఘన నివాళి... జిల్లా ఎస్పీ

బాపట్ల అక్టోబర్ 7 బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పమాలలు కూర్చి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి రచించిన రామాయణం యుగాలు మారినా సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. వాల్మీకి ఆది కవి గా రామాయణం ఆది కావ్యం గా



పరిగణించబడిందని, ఇది మానవ సంబంధాలు, కుటుంబ విలువలు, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని సమాజానికి అందించే శక్తి కలిగిందని అన్నారు. చెడు మార్గాన్ని వదిలి సద్గుణ మార్గాన్ని ఎంచుకుంటే ప్రతి వ్యక్తి మహర్షి స్థాయికి చేరవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. సీఐ జి.నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ. షేక్ మౌలుద్దీన్ మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గొట్టిపాటికి ఎదురు వ్యూహం మొదలయ్యిందా?

## అద్దంకి వైసీపీలో కొత్త జోరు.అశోక్ కరణం ఆప్యాయ సంభాషణతో ఊహాగానాలు వేడెక్కుతున్నాయి.

అద్దంకి, అక్టోబర్ 7 అద్దంకి రాజకీయ వేదికపై ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల వైసీపీ అధిష్టానం అద్దంకి నియోజకవర్గానికి కొత్త ఇన్‌చార్జ్ గా నియమించిన డాక్టర్ చింతలపూడి. అశోక్ కుమార్ సోమవారం బాపట్ల పార్టీ కార్యాలయంలో జరిగిన వైసిపి జిల్లా స్థాయి సమావేశంలో చీరాల వైసీపీ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ పక్కనే కూర్చొని ఆప్యాయంగా మాట్లాడిన దృశ్యం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కరణం. వెంకటేష్, ఆయన తండ్రి కరణం. బలరాం కు అద్దంకి నియోజకవర్గంలో ప్రతి మండలంలో బలమైన అనుచర వర్గం ఉంది. గతంలో కరణం. బలరాం ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి ప్రాతినిధ్యం వహించగా, ఆయన కుమారుడు కరణం. వెంకటేష్ అద్దంకిలో పోటీ చేసి, ప్రస్తుత మంత్రి గొట్టిపాటి. రవికుమార్ చేతిలో తక్కువ తేడాతో పరాజయం పాలయ్యారు. ఆ తరువాత వారు అద్దంకిని వీడి చీరాల నియోజకవర్గ వెళ్లిపోయారు. అయినప్పటికీ అద్దంకిలో వారికంటూ ఒక బలమైన అనుచర వర్గాన్ని ఏర్పరుచుకున్నారు. ఇప్పుడు అద్దంకిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన వైసీపీ ఇన్‌చార్జ్ చింతలపూడి. అశోక్ కుమార్ కరణం. వెంకటేష్‌తో ఆప్యాయంగా మాట్లాడటం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇరువురి మధ్య ఏర్పడిన ఈ స్నేహపూర్వక వాతావరణం అద్దంకి వైసీపీకి విజయానికి సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం



అద్దంకి నియోజకవర్గంలో వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న గొట్టిపాటి. రవికుమార్ అద్దంకిలో బలమైన రాజకీయ స్థావరం ఏర్పరచుకున్నారు. ఈ నేపథ్యంలో, వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఎదురు నిలిచే శక్తిని వైసీపీ నిర్మించేందుకు అధిష్టానం వ్యూహాత్మకంగా కదులుతోంది. ఇలాంటి సమయంలో అశోక్ కుమార్, కరణం. వెంకటేష్ కలయిక వైసీపీకి బలాన్నిచ్చే పరిణామంగా భావిస్తున్నారు పార్టీ నేతలు. అద్దంకిలో పార్టీ అంతర్గత విభేదాలు తగ్గి, బలమైన సమన్వయం నెలకొంటే రాబోయే ఎన్నికల్లో పార్టీ ఫలితాలపై సానుకూల ప్రభావం పడే అవకాశం ఉందని స్థానిక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే నియోజకవర్గానికి చెందిన రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డి, గత వైసీపీ ప్రభుత్వంలో అద్దంకి ఇన్చార్జిగా కొనసాగిన బాచిన. కృష్ణ చైతన్య ఆయన తండ్రి బాచిన. చెంచు గరటయ్య మద్దతు కూడా అశోక్ కుమార్ కి లభిస్తే, అద్దంకిలో రాబోయే ఎన్నికలలో వైసీపీ జెండా ఎగరడం పెద్ద కష్టం కాదు అని, వైసిపి కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అశోక్ కుమార్ కొత్తగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో చురుకైన సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీని బలపరచడమే తన మొదటి లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇక కరణం వెంకటేష్ వంటి నాయకులతో సమన్వయం పెంచడం వైసీపీ వ్యూహానికి మరో బలమైన దిశగా మారవచ్చని భావిస్తున్నారు. అద్దంకి రాజకీయాల్లో ఈ కొత్త అనుబంధం, వైసీపీకి ఆత్మవిశ్వాసాన్ని, కార్యకర్తలకు ఉత్తేజాన్ని అందిస్తోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# స్పోర్ట్స్ న్యూస్

# ఒకప్పుడు విరాట్ కోహ్లీ జట్టులో సభ్యులు.. ఇప్పుడు ఫీల్డ్ అంపైర్లు



కొందరు తమలో సామర్థ్యం ఉన్నప్పటికీ కెరీర్‌లో ఎదగలేకపోతారు. మరికొందరు ట్యాలెంట్‌తోపాటు మరికొన్ని కారణాలతో సమున్నత స్థానాలకు చేరుతారు. ఒకప్పుడు అండర్ 19 వరల్డ్ కప్ సాధించిన భారత జట్టులో సభ్యులైన తన్మయ్ శ్రీవాస్తవ (35), అజితేశ్ అర్గల్ (37), విరాట్ కోహ్లీ దీనికి నిదర్శనం. 2008లో అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో టీమ్‌మేట్స్. కోహ్లీ కెప్టెన్ కాగా, మిగిలిన ఇద్దరు టీమ్ఇండియా ట్రోఫీ సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో రికార్డులు సాధించిన కోహ్లీ ఇప్పటికీ భారత జట్టులో ప్రధాన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. అజితేశ్ తన్మయ్ మాత్రం దేశవాళీ క్రికెట్‌తోనే తమ కెరీర్‌ను ముగించారు. అయితే వారిద్దరు మరోసారి క్రికెట్ గ్రౌండ్‌లోకి అడుగుపెట్టారు. అయితే ఆటగాళ్లలా కాకుండా.. అంపైర్లుగా ( ఈ ఇద్దరు స్నేహితులు ప్రస్తుతం ఇండియా-ఏ, ఆస్ట్రేలియా-ఏ జట్ల మధ్య జరుగుతున్న టోర్నీలో ఫీల్డ్ అంపైర్లుగా వ్యవహరిస్తున్నారు.అర్గల్‌కు దేశవాళీ క్రికెట్‌లో తక్కువ అనుభవమే (10 మ్యాచులు) ఉన్నప్పటికీ, శ్రీవాస్తవ మాత్రం 90 దేశవాళీ మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఇద్దరు 2023లో బీసీసీ అంపైరింగ్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. దీంతో రంజీ ట్రోఫీ, విజయ్ హజారే, సయీద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, ఐపీఎల్‌లో ఫీల్డ్ అంపైర్లుగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా-ఏ జట్టుతో జరుగుతున్న మ్యాచులకు అంపైర్లుగా పనిచేస్తున్నారు. అయితే వీరిద్దరు ఐసీసీ మ్యాచ్‌లకు అంపైర్లుగా పనిచేయాలంటే ముందుగా ఐసీసీ ఎమిరేట్స్ ప్యానల్‌లో స్థానం సంపాదించాల్సి ఉంటుంది. అనంతరం ఎలైట్ ప్యానల్‌లో మెంబర్ అవ్వాలి. కాగా, భారత్ నుంచి ఐసీసీ ఎలైట్ ప్యానల్‌లో ప్రస్తుతం నితిన్ మీనన్ మాత్రమే ఉన్నారు.కోహ్లీ స్నేహితుడైన తన్మయ్ శ్రీవాస్తవ.. ఐపీఎల్ 2025 సీజన్‌లో అంపైర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. దీంతో ఐపీఎల్‌లో ఆటగాడిగా.. అంపైర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఏకైక వ్యక్తిగా చరిత్ర సృష్టించాడు. విరాట్ కోహ్లీ సారథ్యంలో అండర్ 19 ప్రపంచకప్ గెలిచిన భారత యువ జట్టులో సభ్యుడైన తన్మయ్.. సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో 46 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో మొత్తం 6 మ్యాచ్‌ల్లో 262 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన తన్మయ్ శ్రీవాస్తవ.. పార్ట్‌టైమ్ బౌలింగ్ చేసేవాడు.ఉత్తరప్రదేశ్ తరఫున దేశవాళీ క్రికెట్ ఆడిన తన్మయ్ శ్రీవాస్తవ 2008-09 సీజన్‌లో యూపీ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మొత్తం 90 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 10 సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలతో 4918 పరుగులు చేశాడు. 44 లిస్ట్ ం మ్యాచ్‌లలో 7 హాఫ్ సెంచరీలతో 1728 పరుగులు, 34 టీ20 మ్యాచ్‌లలో 649 పరుగులు నమోదు చేశాడు.ఐపీఎల్‌లో తన్మయ్ 2008 నుంచి 2010 వరకు కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్) జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత 2011లో కొచ్చి టస్కర్స్ కేరళ, 2012లో డెక్కన్ చార్జర్స్ జట్టుకు ఆడాడు. అయితే ఐపీఎల్‌లో అతనికి పెద్దగా ఆడే అవకాశం రాలేదు. కేవలం 7 మ్యాచ్‌ల్లో 8 పరుగులు మాత్రమే చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించినా అవకాశాలు రాకపోవడంతో తన్మ శ్రీవాస్తవ 30 ఏళ్ల వయసులోనే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆ తర్వాత అంపైర్‌గా శిక్షణ తీసుకున్నాడు. అతను బీసీసీఐ లెవెల్ 2 అంపైరింగ్ కోర్సును పూర్తి చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః) కోసం టాలెంట్ స్కౌట్‌గా, నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో అండర్-16 ఫీల్డింగ్ కోచ్‌గా కూడా పనిచేశాడు.

## వాడేంటో.. వాడి ఆట ఏంటో అర్థం కావడం లేదు: మాజీ క్రికెటర్

రెడ్ బాల్ క్రికెట్‌కు దూరంగా ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌పై మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ విమర్శలు గుప్పించాడు. అసలు శ్రేయస్ అయ్యర్ ఏంటో, అతని ఆట ఏంటో అర్థం కావడం లేదన్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌కు ఫిట్‌గా లేని శ్రేయస్ అయ్యర్.. వైట్ బాల్ క్రికెట్ ఎలా ఆడుతున్నాడని ప్రశ్నించాడు.ఆస్ట్రేలియా-ఏతో అనధికార టెస్ట్ ఆడిన శ్రేయస్ అయ్యర్.. రెండో మ్యాచ్‌కు ముందు జట్టు నుంచి తప్పుకున్నాడు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో రెడ్ బాట్ క్రికెట్‌కు కొంత కాలం దూరంగా ఉంటానని బీసీసీఐకి సమాచారమిచ్చాడు. ఈ వార్తలను బోర్డు కూడా ధృవీకరించింది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా-ఏతో రెండో అనధికార టెస్ట్ ఆడని శ్రేయస్ అయ్యర్.. అదే జట్టుతో మూడు అనధికార వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు కూడా శ్రేయస్ అయ్యర్ ఎంపికయ్యాడు. నయా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు అయ్యర్ డిప్యూటీగా కూడా వ్యవహరించనున్నాడు.టెస్ట్ క్రికెట్‌కు దూరంగా ఉండాలనే శ్రేయస్ అయ్యర్ నిర్ణయంపై తాజాగా మాట్లాడిన దిలీప్ వెంగ్‌సర్కార్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. 'నిజం చెప్పాలంటే శ్రేయస్ అయ్యర్ నిర్ణయం నాకు కాస్త గందరగోళంగా ఉంది. ఎందుకంటే అతను రెడ్ బాల్ క్రికెట్‌కు ఫిట్‌గా లేనని చెప్పి విరామం తీసుకున్నాడు. కానీ వైట్‌బాల్ క్రికెట్‌కు ఫిట్‌గా ఉన్నానని చెబుతూ.. ఆడుతున్నాడు కూడా. అసలు రెడ్ బాల్, వైట్ బాల్ క్రికెట్‌కు మధ్య తేడా ఏంటో నాకు అర్థం కావడం లేదు. వైట్ బాల్ క్రికెట్‌కు ఫిట్‌గా ఉంటే రెడ్ బాల్ క్రికెట్ కూడా ఆడొచ్చనేది నా అభిప్రాయం. రెడ్ బాల్ లేదా వైట్‌బాల్ క్రికెట్‌ను ఎంచుకోవడం నా అవగాహనకు మించిన అంశం.'అని దిలీప్ వెంగ్‌సర్కార్ సెటైర్లు పేల్చాడు.మరోవైపు శ్రేయస్ అయ్యర్ విజ్ఞప్తితోనే అతన్ని టెస్ట్ క్రికెట్ పరిగణలోకి తీసుకోవడం లేదని బీసీసీఐ ఓ ప్రకటనలో పేర్కొంది.'శ్రేయస్ అయ్యర్ రెడ్ బాల్ క్రికెట్ నుంచి ఆరు నెలల విరామం కావాలని బీసీసీఐని కోరాడు. యూకేలో వెన్ను ఆపరేషన్ చేయించుకొని



పూర్తిగా కోలుకున్నప్పటికీ.. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడుతున్నప్పుడు నొప్పి తిరగబెట్టినట్లు అవుతుందని, కండరాలు బిగుసుపోతున్నాయని పేర్కొన్నాడు. ఈ క్రమంలోనే లాంగ్ ఫార్మాట్‌కు బ్రేక్ ఇచ్చి ఈ సమయాన్ని ఫిట్‌నెస్ మెరుగుపరుచుకోవడానికి ఉపయోగించుకుంటానని తెలిపాడు. అతన్ని నిర్ణయాన్ని గౌరవిస్తూ టెస్ట్ ఫార్మాట్‌కు పరిగణలోకి తీసుకోవడం లేదు. ఈ క్రమంలోనే ఇరానీ కప్‌కు ఎంపిక చేయలేదు.'అని బీసీసీఐ తెలిపింది.

## శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ.. రోహిత్ శర్మ మాస్టర్ ప్లాన్!

టీమిండియా వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించడం తీవ్ర చర్చనీయాంశమైంది. టీ20, టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ.. వన్డే ప్రపంచకప్ 2027 గెలవడమే తన లక్ష్యమని చెప్పాడు. కానీ టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్లు మాత్రం హిట్‌మ్యాన్ ప్రపంచకప్ వరకు జట్టులో కొనసాగుతాడా? కొనసాగినా ఫామ్‌లో ఉంటాడా? అనే సందేహంలో ఉన్నారు.ఈ క్రమంలోనే అతన్ని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి శుభ్‌మన్ గిల్‌ను నయా సారథిగా ఎంపిక చేశారు. వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీని దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపాడు. ఈ విషయాన్ని రోహిత్ శర్మకు చెప్పే ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించాడు. అంతేకాకుండా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ ఇవ్వలేదని కూడా చెప్పాడు. ఈ లెక్క ప్రకారం ఫామ్‌లో ఉంటేనే ఈ ఇద్దరు ఆటగాళు జట్టులో కొనసాగుతారని అగార్కర్ పరోక్షంగా హింట్ ఇచ్చాడు.మరోవైపు రోహిత్ శర్మ మాత్రం వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా సిద్దమవుతున్నాడు. ఇందు కోసం అతను మాస్టర్ ప్లాన్ రచించాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టిన రోహిత్.. బరువు తగ్గాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా ఆడుతుండగానే.. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ) సీఓఈలో చేరి ఫిట్‌నెస్ టెస్ట్‌ల్లో పాల్గొన్నాడు. వాటిలో నెగ్గి బ్యాటింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. సెప్టెంబర్ 16 నుంచి బెంగళూరులో దాదాపు వారం రోజులు గడిపిన రోహిత్ శర్మ.. ఆస్ట్రేలియా కండిషన్స్‌కు తగ్గట్లు సన్నదమయ్యాడు. ఆసీస్ ఫాస్ట్ బౌలర్లను దృష్టిలో పెట్టుకొని నెట్స్‌లో గంటల తరబడి ప్రాక్టీస్ చేశాడు. ముఖ్యంగా పొడవైన బౌలర్లను ఎదుర్కొన్నాడు. ప్రతీ రోజు రెండు గంటల పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. అతని ప్రాక్టీస్‌కు 10 మంది బౌలర్లు, త్రోడౌన్ స్పెషలిస్ట్‌లు సాయం చేశారు.ఆస్ట్రేలియా పర్యటన రోహిత్ శర్మకు సవాల్‌తో కూడుకున్నది. 2022 తర్వాత అతను తొలి సారిగా ఆటగాడిగా బరిలోకి దిగుతున్నాడు. మెరుగైన ప్రదర్శన చేస్తేనే జట్టులో కొనసాగుతాడు. లేదంటే తుది జట్టులో చోటు కూడా ఉండదనే విషయం రోహిత్‌కు తెలుసు. ఈ క్రమంలోనే ఇందుకు అనుగుణంగా రోహిత్ మానసికంగా సిద్ధమవడంతో పాటు బ్యాటర్‌గా సత్తా చాటేందుకు రెడీ అవుతున్నాడు. రోహిత్ శర్మ కఠోర సాధన చూస్తుంటే అంత సులువుగా అతను భారత జట్టును వీడేలా కనిపించడం లేదు. 2027 వన్డే ప్రపంచకప్ గెలిచే రిటైర్మెంట్ ప్రకటించాలనే కసితో రోహిత్ ఉన్నాడనే విషయం అర్థమవుతుంది. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌తో రోహిత్ శర్మ టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు.



## మరో 54 పరుగులు చేస్తే.. కోహ్లీ పేరిట కొత్త రికార్డు



ముంబై : ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు విరాట్ కోహ్లీ ఎంపికైన విషయం తెలిసిందే. అయితే ఆ సిరీస్‌లో ఒకవేళ కోహ్లీ రాణిస్తే అతని ఖాతాలో ఓ కొత్త రికార్డు చేరనున్నది. 2025 చాంపియన్స్ ట్రోఫీలో ప్రదర్శించిన ఫామ్‌ను కొనసాగిస్తే అప్పుడు అతను రికార్డు పుస్తకాల్లో ఎక్కడం ఖాయం అవుతుంది. వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్లలో ప్రస్తుతం కోహ్లీ మూడవ స్థానంలో ఉన్నాడు. ఒకవేళ అతను రాబోయే వన్డే సిరీస్‌లో మరో 54 పరుగులు చేస్తే, అప్పుడు అతను రెండోవ స్థానానికి చేరుకుంటాడు. వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్లలో సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.హ్లీ ఇప్పటి వరకు 302 వన్డేలు ఆడాడు. వాటిల్లో అతను 14,181 రన్స్ చేశాడు. సచిన్ టెండూల్కర్ వన్డేల్లో 18,426 రన్స్ చేశాడు. ఇక సంగక్కర 14,234 రన్స్ చేశాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో మరో 54 పరుగులు చేస్తే, ఆల్ టైం లిస్టులో అతను రెండవ స్థానానికి చేరుకుంటాడు. అయితే ఏడు నెలల బ్రేక్ తర్వాత కోహ్లీ మళ్లీ వన్డేలు ఆడుతున్నాడు. 2025 చాంపియన్స్ ట్రోఫీలోఅతను 54 సగటుతో 218 రన్స్ స్కోరు చేశాడు. టీ20, టెస్టు క్రికెట్‌కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌పై ఫోకస్ పెట్టాడు.ఆస్ట్రేలియా గడ్డపై విరాట్ 29 వన్డేలు ఆడాడు. వాటిల్లో కోహ్లీ 1327 రన్స్ స్కోరు చేశాడు. దాంట్లో అయిదు సెంచరీలు, ఆరు ఫిఫ్టీలు ఉన్నాయి.

## ఇండియాతో సిరీస.. ఆసీస వన్డే, టీ20 కెప్టెన్‌గా మిచెల్ మార్ష్



సిడ్నీ: ఇండియాతో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా తమ జట్లను ప్రకటించింది. గాయం నుంచి కోలుకుంటున్న ప్యాట్ కమ్మిన్స్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయలేదు. ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌కు మిచెల్ మార్ష్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి ఇండియా, ఆస్ట్రేలియా మధ్య తొలి వన్డే జరగనున్నది. వన్డే జట్టులో ఆస్ట్రేలియా కొన్ని మార్పులు చేసింది. వన్డే స్క్వాడ్ నుంచి లబుషేన్‌ను తప్పించింది. అతని స్థానంలో మాథ్యూ రెన్‌షాను తీసుకున్నది. రెన్‌షా ఇప్పటి వరకు ఆస్ట్రేలియా తరపున 14 టెస్టులు ఆడాడు. అయితే 2022 పాకిస్థాన్ టూరులో అతను వన్డే జట్టులో ఉన్నా.. ఇంకా అరంగేట్రం చేయలేదు. కమ్మిన్స్ లేకపోవడంతో.. మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ ప్రధాన బౌలర్ల పాత్రను పోషించనున్నారు. వీరితో పాటు పేస్ బౌలింగ్ బృందంలో గ్జావియర్ బార్ట్‌లెట్, బెన్ డ్వార్షియస్ ఉన్నారు.బ్యాటర్ రెన్‌షా గత సీజన్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున భారీగా పరుగులు సాధించాడు. అతను 50 సగటుతో 350 రన్స్ చేశాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో 80, 106, 62 రన్స్ స్కోర్ చేశాడు. పెర్త్‌లో జరగనున్న ఫస్ట్ వన్డే మ్యాచ్‌కు అలెక్స్ క్యారీ దూరం కానున్నాడు. అక్టోబర్ 15వ తేదీన ఓవల్‌లో జరగనున్న షీఫీల్డ్ షీల్డ్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. మణికట్టుకు సర్జరీ కావడం వల్ల గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను టీ20 సిరీస్‌ను తప్పించారు. తొలి రెండు టీ20 లకు మాత్రమే ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఇండియాతో మొత్తం మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి.వన్డే జట్టు: మిచెల్ మార్ష్, గ్జావియర్ బార్ట్‌లెట్, అలెక్స్ క్యారీ, కూపర్ కన్నోలీ, బెన్ డ్వార్షియస్, నాథన్ ఎల్లిస్, కెమరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్,జోష్ ఇంగ్లిష్, మిచెల్ ఓవన్, మాథ్యూ రెన్‌షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.టీ20 జట్టు: మిచెల్ మార్ష్, సీన్ అబాట్, గ్జావియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ డ్వార్షియస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహనెమన్, మిచెల్ ఓవన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.


## మీ నాన్నతో కలిసి ఆటో తోలుకో: తనను ట్రోలింగ్ చేశారన్న సిరాజ్

న్యూఢిల్లీ: టీమ్ఇండియా స్టార్ స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్ పలు ఆసక్తికర అంశాలలను అభిమానులతో పంచుకున్నాడు. ఇటీవలి ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌తో పాటు కెరీర్ తొలినాళ్లలో ఎదురైన చేదు అనుభవాలు, కెప్టెన్ గిల్ మద్దతు, సోషల్‌మీడియాలో ట్రోలింగ్ లాంటి వాటిపై మాట్లాడాడు. 'కెరీర్ మొదట్లో అప్పటి టీమ్ఇండియా కెప్టెన్ ధోనీ ఇచ్చిన సలహాలు, సూచనలు బాగా పనిచేశాయి. మెరుగ్గా రాణిస్తే మెచ్చుకునేవాళ్లే..విఫలమైనప్పుడు తీవ్ర విమర్శలు చేస్తారన్న ధోనీ మాటలు నమ్మాను.ఇతరులు ఏమంటున్నారో అసలు పట్టించుకోవద్దు. బాగా ఆడినప్పుడు ప్రపంచం మొత్తం నీతోనే ఉంటుంది, అదే ఫెయిల్ అయితే వెళ్లి మీ నాన్నతో కలిసి ఆటో తోలుకో అన్న వాళ్లు ఉన్నారు. ధోనీ చెప్పినట్లు సోషల్‌మీడియాను ఫాలో కావడం పూర్తిగా మానేశాను. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో సత్తాచాటడం ఆత్మవిశ్వాసాన్నిచ్చింది. బుమ్రా గైర్హాజరీలో జట్టు బౌలింగ్ భారాన్ని మోశాను. లార్డ్స్ టెస్టు ఓటమి తీవ్ర మనోవేదనకు గురి చేసినా..ఓవల్ విజయం అది మరిచిపోయేలా చేసింది' అని సిరాజ్ పేర్కొన్నాడు.



# మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..







కాకరకాయ ప్రపంచంలో అత్యంత ఇష్టపడే కూరగాయలలో ఒకటి కాదు, కానీ మీరు మీ ఆహారంలో చేర్చుకోగల అత్యంత పోషకమైన కూరగాయలలో ఇది ఒకటి. మీరు ఈ వింత చేదు కాకరకాయను కొన్ని రోజులు తినడం ప్రారంభిస్తే, దాని రుచి మీ నాలుకపై పెరగడం ప్రారంభించి, క్రమంగా మీరు దాని అభిమాని అవుతారు. కూరగాయల్లో ఒకటైన ఈ కాయ చేదుగా ఉన్నా, ఇందులోని ఔషధ గుణాలను చూసిన మన పెద్దలు ఎన్నో రోగాలకు ఔషధంగా వాడుతున్నారు. మధుమేహానికి సరైన ఔషధం మరియు ఆహారం. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాజా కాకరకాయ రసాన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి మరియు డయాబెటిస్‌కు సంబంధించిన లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా ఊబకాయం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ మొదలైనవి.కాకరకాయ రుచి మనకు నచ్చకపోయినా, అందులోని విలువైన పోషకాలు విటమిన్ ఎ, బి మరియు సి పుష్కలంగా లభిస్తాయి. ఇది కాకుండా, కెరోటిన్, బీటాకెరోటిన్, లుటిన్, ఐరన్, జింక్, పొటాషియం, మెగ్నీషియం మరియు మాంగనీస్ వంటి ఫ్లేవనాయిడ్లు కూడా ఉన్నాయి. ఇది కాకుండా, పొట్లకాయ రసంలో అద్భుతమైన మొత్తంలో కరిగే ఫైబర్, రెట్టింపు కాల్షియం, పొటాషియం మరియు అధిక స్థాయి బీటా కెరోటిన్ వంటి పోషకాలతో నిండిన ఈ చేదు కాకరకాయ మీ బరువు తగ్గించే పనిని చాలా వేగవంతం చేస్తుంది. కాకరకాయ రసం కొవ్వు కణాలను నాశనం చేస్తుందని మరియు కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా మరియు పెరుగుదలను నిరోధిస్తుందని తాజా పరిశోధనలో తేలింది.కాకరకాయ ఊబకాయం చికిత్సకు సహజ ఏజెంట్‌గా సహాయపడుతుందని నిర్ధారించారు. కాబట్టి మీరు ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి నిమ్మరసం లేదా ఇతర డిటాక్స్ డ్రింక్స్ తీసుకుంటే, ఒకసారి దాని స్థానంలో కాకరకాయ రసం తీసుకోండి. అది ఎలా పనిచేస్తుందో చూడండి. కాకరకాయ రసం స్థూలకాయాన్ని ఎలా తగ్గించగలదో ఈ కథనంలో తెలుసుకుందాం.కాకరకాయలో మూడు ముఖ్యమైన లక్షణాలు మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. ముఖ్యంగా, ఇందులోని క్యారంటిన్ అనే పోషకం రక్తంలో గ్లూకోజ్‌స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది, విసిన్ (పాలీపెప్టైడ్-పి) అనే పోషకం ఇన్సులిన్‌తో సమానమైన లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ రెండు లక్షణాలు టైప్ 2 దయాబెటిస్‌తో సహా అన్ని మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.టైప్ 2 మధుమేహ వ్యాధిగ్రస్తుల శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసినప్పటికీ, శరీరంలోని కణాలు దానిని ఉపయోగించడంలో విఫలమవుతాయి, కాబట్టి రక్తంలోని గ్లూకోజ్ ఉపయోగించకుండా బయటకు వెళ్లిపోతుంది. టైప్ 1 దయాబెటిస్ వారి శరీరంలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయదు. కాబట్టి గ్లూకోజ్ ఉపయోగించబడదు.ఎథ్నోఫార్మాకోల్జీ అనే మెడికల్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, క్రమం తప్పకుండా 2000 మిల్లీగ్రాముల కాకరకాయ రసాన్ని తీసుకుంటే టైప్ 2 దయాబెటిస్‌లో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు గణనీయంగా తగ్గాయి. అలాగే, కాకరకాయలోని వెజిటబుల్ ఇన్సులిన్ టైప్ 1 దయాబెటిక్స్ రక్తంలో ఇన్సులిన్ ప్రత్యామ్నాయంగా పని చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కెమిస్ట్రీ అండ్ బయాలజీ అనే మరో జర్నల్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, కాకరకాయ యొక్క చేదు రుచి మధుమేహ వ్యాధిగ్రస్తుల



ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు వారి రక్తం నుండి గ్లూకోజ్‌ను ఉపయోగించుకోవడంలో సహాయపడుతుంది మరియు గ్లైసెమిక్ సూచికను మెరుగుపరుస్తుంది.మధుమేహ వ్యాధిగ్రస్తులు మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ యాభై నుండి వంద మిల్లీలీటర్ల తాజా కాకరకాయ రసాన్ని తీసుకోవడం మంచిది. అంటే, సుమారు 900 మిల్లీగ్రాముల సాంద్రీకృత కాకరకాయ రసాన్ని లేదా 10-50 ఎశ్రీ/రోజు టింక్చర్ యొక్క ఔషధ మోతాదును తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కాకరకాయ రసం తీసుకోవడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు:కాకరకాయలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి. ఇది గుండెపోటు మరియు స్ట్రోక్ అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది. కాకరకాయ కూడా రక్తపోటును ఆరోగ్యకరమైన పరిమితుల్లో ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలోకి వచ్చే సోడియం లవణాలు రక్తపోటును ప్రభావితం చేయనందున ఇది సాధ్యమవుతుంది.కాకరకాయ రసం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది మరియు కాలేయానికి సంబంధించిన వివిధ సమస్యల నుండి రక్షిస్తుంది. ఒక పరిశోధన ప్రకారం, కాకరకాయ రసం తీసుకోవడం కాలేయం యొక్క యాంటీఆక్సిడెంట్ కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది.కాకరకాయ రసంలోని యాంటీ ఆక్సిడెంట్ గుణం అనేక యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంది, అలర్జీలను నయం చేస్తుంది మరియు కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే, ఇందులోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి నష్టపరిచే ఆక్సిజన్ రాడికల్స్‌ను నివారిస్తాయి మరియు కణాలు సరిగ్గా పనిచేయడంలో సహాయపడతాయి. ఈ జ్యూస్‌లోని యాంటీ క్యాన్సర్ మరియు యాంటీ ట్యూమర్ లక్షణాలు ప్రోస్టేట్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ మరియు సర్వైకల్ క్యాన్సర్ వ్యాప్తి చెందకుండా నిరోధిస్తాయి.కాకరకాయ రసంలో విటమిన్లు, ఖనిజాలు మరియు కరిగే ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఈ కరిగే ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది మరియు కడుపు నిండిన అనుభూతిని కలిగించడం ద్వారా అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. అలాగే విటమిన్లు మరియు ఖనిజాలు జీవరసాయన ప్రక్రియను వేగవంతం చేస్తాయి. అలాగే, ఇందులో కేలరీలు, కొవ్వు మరియు కార్బోహైడ్రేట్లు చాలా తక్కువగా ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.కాకరకాయ రసాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి శుక్లాలు వంటి దృష్టి సంబంధిత సమస్యలు నయమవుతాయి. ఈ జ్యూస్‌లోని బీటా కెరోటిన్ మరియు విటమిన్ ఎ కళ్లకు మేలు చేస్తుంది మరియు కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కళ్ల చుట్టూ ఉన్న నల్లటి వలయాలను సరిచేయడంలో కూడా కాకరకాయ రసం సహాయపడుతుంది.కాకరకాయ రసంలో ఉండే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు చర్మ స్థితిస్థాపకతను పెంచుతాయి, వృద్ధాప్య సంకేతాలను ఆలస్యం చేస్తాయి మరియు ఫైన్ లైన్స్ కనిపించకుండా చేస్తాయి. ఇది మొటిమలు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యల నుండి చర్మాన్ని కాపాడుతుంది మరియు హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కూడా రక్షిస్తుంది. కాకరకాయ రసాన్ని తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం మరియు చివర్లు చీలిపోవడం నివారించి జుట్టుకు బలం చేకూరుతుంది.ఈ రసాన్ని మితంగా తీసుకోవాలి. అతిగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి మరియు విరేచనాలు వస్తాయి. గర్భిణీ స్త్రీలు చాలా తక్కువ మొత్తంలో మాత్రమే తీసుకోవాలి, ఎందుకంటే ఇది గర్భాశయాన్ని ఉత్తేజపరుస్తుంది మరియు అకాల పుట్టుకకు దారితీస్తుంది.

## ఈ వేసవికాలంలో చర్మం చల్లగా ఉండటానికి సూపర్ ఫేస్ ప్యాక్!



వేసవి ప్రారంభంతో, చాలామంది ఎండలో వెళ్ళడానికి భయపడుతున్నారు. ఏప్రిల్, మేనెల్లో ఎండలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, ఈ సమయంలో ఆరోగ్యంతో పాటు, చర్మ సంరక్షణ కూడా ముఖ్యమే. మీరు ఎండలో వెళ్ళినప్పుడు, మీరు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, చర్మం బర్న్ అవుతుంది. ఇంకా వేసవిలో చెమట కారణంగా చర్మ రంధ్రాలు మూసుకోవడం, చర్మ రంగు మారడం, వాపు వంటి సమస్యలు ఉంటాయి.అంతేకాక, ఎండలకు చర్మ రంగులో కూడా మార్పు వస్తుంది. చర్మం బర్న్ అయినట్లు, నల్లగా స్కిన్ టాన్ ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి, చర్మ కణాలను చల్లగా మరియు రిఫ్రెష్ చేయడానికి వేసవిలో కొన్ని ఫేస్ ప్యాక్‌లను ఉపయోగించడం మంచిది. అందుకోసం చర్మాన్ని చల్లటి నీటితో శుభ్రపరుచుకోవడం మరియు శరీరాన్ని చల్లగా ఉంచడం మాత్రమే సరిపోదు. వీటి నివారణకు ఇంట్లోనే కోల్డ్ మాస్క్ లను ఉపయోగించవచ్చు.ఎండాకాలంలో మీ చర్మం చల్లగా ఉండటానికి సహాయపడే ఫేస్ ప్యాక్‌లు ఇక్కడ ఉన్నాయి. పండ్లు శరీరాన్ని చల్లబరుస్తున్న పండ్ల మాదిరిగా చర్మానికి చల్లగా సహాయపడతాయి. సాధారణ పదార్థాలతో చర్మం కోసం ఫేస్ ప్యాక్ ఎలా ఉంచాలో చూద్దాం..మామిడి వేసవిలో లభిస్తుంది. 1 టేబుల్ స్పూన్ మామిడి గుజ్జు తీసుకొని, 1 టేబుల్ స్పూన్ గోల్డ్ క్రీమ్, 1 టేబుల్ స్పూన్ చల్లని పాలు వేసి ముఖం, చేతులు మరియు కాళ్ళను కడగాలి. ఇది వేసవిలో చర్మం చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది మీరు ఎక్కువ కాలం జీవించాలనుకుంటున్నారా?: అత్యధిక ఆయుర్దాయం ఉన్న 4 దేశాలు ఇవే!మీరు ఎక్కువ కాలం జీవించాలనుకుంటున్నారా?: అత్యధిక ఆయుర్దాయం ఉన్న 4 దేశాలు ఇవే!పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. వేసవిలో పుచ్చకాయ కొనుగోలు చేసే వారి సంఖ్య అత్యధికం. మీ ఇంటిలో పుచ్చకాయ ఉంటే, 1/2 కప్పు పుచ్చకాయ గుజ్జు 1 టేబుల్ స్పూన్ పెరుగుతో కలపండి, ముఖం, చేతులు మరియు కాళ్ళపై రుద్దండి మరియు చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.చినీఎవని'బ ఆజీఎ 2023: మహిళా సీనియర్ న్యాయవాదుల సంఖ్య మరీ ఇంత తక్కువా? గణాంకాలు ఏం చెబుతున్నాయంటే..చినీఎవని'బ ఆజీఎ 2023: మహిళా సీనియర్ న్యాయవాదుల సంఖ్య మరీ ఇంత తక్కువా? గణాంకాలు ఏం చెబుతున్నాయంటే..అరటిపండును మెత్తగా పేస్ట్ చేసి ముఖం , కాళ్ళు, చేతులకు అప్లై చేసి మర్దన చేయాలి. ఇది వేసవిలో చర్మం చల్లగా ఉండటానికి సహాయపడుతుంది.మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి.

## తెల్ల జుట్టును నల్లగా మార్చే న్యాచురల్ హెయిర్ ప్యాక్ లు ..!!

నేటి యువతలో చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గ్రే హెయిర్. బాల్యంలో లేదా యుక్తవయస్సులో జుట్టు తెల్లగా కలిగి ఉండటం వారిని చాలా ఇబ్బందులకు గురిచేసే విషయం. అయితే, ఇవేమీ పరిష్కరించలేని సమస్యలు కావు. నేచురల్‌గా గ్రే హెయిర్‌ను తిరిగి నల్లగా మార్చడానికి అనేక మార్గాలు ఉన్నాయి. తలపై పదే పదే బ్లీచింగ్ లేదా కెమికల్స్ అప్లై చేయడం వల్ల రంగు మొత్తం తొలగిపోతుందని బ్యూటీషియన్ నిపుణులు అంటున్నారు.జుట్టుకు రసాయనాలు పూస్తే, జుట్టు పెరుగుదల మరియు నాణ్యత తగ్గుతుంది. అలాగే మరింత జుట్టు నెరవడానికి దారితీస్తుంది. నేచురల్ రెమెడీస్ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ కలిగించకుండా మీ జుట్టు పెరుగుదలకు మరియు జుట్టు ఆరోగ్యానికి సహాయపడతాయి. యుక్తవయస్సు రాకముందే జుట్టు నెరిసిపోతున్నవారు? ఇప్పటికే తెల్ల జుట్టు ఉన్న వారు కూడా ఈ క్రింద పరిచయం చేసిన హోం రెమెడీస్ ను ఎలా ఉపయోగించాలో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.అకాల బూడిద జుట్టుకు అనేక కారణాలు ఉన్నాయి. జన్యుశాస్త్రం నుండి పర్యావరణ కారకాల వరకు అనేక అంశాలు ఉండవచ్చు.వంశపారంపర్యత: పురుషులు, మహిళలు మరియు పిల్లలలో జుట్టు అకాల నెరసిపోవడానికి ప్రధాన మరియు సాధారణ కారకాల్లో ఒకటి. చరిత్రలో మీరు దీనిని అనుసరించే అవకాశం



ఎక్కువగా ఉంది. బూడిద లేదా తెల్లటి జుట్టు జన్యువరంగా సంక్రమిస్తుంది.గర్భధారణ సమయంలో ఒత్తిడి చాలా నష్టాన్ని కలిగిస్తుందా? దానికి సింపుల్ సొల్యూషన్నర్భధారణ సమయంలో ఒత్తిడి చాలా నష్టాన్ని కలిగిస్తుందా? దానికి సింపుల్ సొల్యూషన్స్మెలనోసైట్స్ అని పిలువబడే జుట్టు మూలాల్లోని కణాలు రెండు పిగ్మెంట్లను ఉత్పత్తి చేస్తాయి. ఈ రెండు వర్ణద్రవ్యం అణువులు, పియోమెలనిన్ మరియు యూమెలనిన్, మానవులకు వారి సహజ జుట్టు రంగును అందిస్తాయి. కానీ కాలక్రమేణా ఇవి సెల్ ఉపరితలంపై మెలనోజోమ్‌ల ఉత్పత్తి ద్వారా క్రమంగా తగ్గుతాయి. అందువల్ల, జుట్టు యొక్క రూపాన్ని బూడిదరంగు లేదా తెల్లగా మారవచ్చు.ఒత్తిడి అనేది ఎవరినైనా ఎప్పుడైనా ప్రభావితం చేసే విషయం. మీరు అనుభవిస్తున్న ఒత్తిడితో, మీ శరీరం ఎలా అనిపిస్తుంది మరియు ఎలా ఉంటుందో మీరు శ్రద్ధ వహించాలి. ఈ రకమైన అసౌకర్యం కింద మీలో ఎలాంటి మూడ్‌లు లేదా ప్రవర్తనలు ఉత్పన్నమవుతాయో కూడా ఇది నిర్ణయిస్తుంది. ఇది భావోద్వేగ, శారీరక లేదా రెండూ కావచ్చు.విటమిన్ ః-12 నాడీ వ్యవస్థ ఆరోగ్యం, మెదడు పనితీరు మరియు గుండె కండరాల అభివృద్ధిని ప్రోత్సహించే అవసరమైన మరియు అవసరమైన విటమిన్. ఇది ఎర్ర రక్త కణాలను తయారు చేయడంలో కూడా సహాయపడుతుంది. మన శరీరాలు ఎక్కువగా నీరు (సుమారు 90 శాతం), చేపలు లేదా మాంసంలో లభించే ప్రోటీన్లు మరియు రక్తపోటును నియంత్రించడానికి పొటాషియం వంటి ఖనిజాలతో తయారు చేయబడినందున మనకు ఇది అవసరం.బ్లాక్ టీ హెయిర్ మాస్క్: బ్లాక్ టీ ని మీ తలకు ఉపయోగించడం ద్వారా త్వరలో మీరు మార్పులు చూస్తారు. తలస్నానం చేసిన తర్వాత తలారా బ్లాక్ టీ వాటర్ పోసుకోవడం వల్ల తెల్ల జుట్టు కూడా తిరిగి నల్లగా మారుతుంది. అంతే కాదు జుట్టుపై బ్లాక్ టీ పడగానే జుట్టు మంచి షైనింగ్ తో న్యాచురల్ గా మెరుస్తుంటుంది.కొబ్బరి నూనె తర్వాత మంచి బ్యూటీ బెనిఫిట్స్ కలిగినది బాదం నూనె. చాలా మొండిగా మారిన తెల్లజుట్టను నివారించడానికి బాదం నూనెను గోరువెచ్చగా వేడి చేసి తలకు అప్లై చేసి బాగా మసాజ్ చేయండి. ఈ నూనెలో ఉండే విటిమన్ ఇ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. తెల్లజుట్టును నివారిస్తుంది.తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఒక బంగాళదుంపను తీసుకుని ఉడికించి , ఆ నీటితో జుట్టును శుభ్రం చేసుకోండి. దీని తర్వాత కొద్దిగా పెరుగును తలకు పట్టించి 10 నిముషాల తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయండి.జుట్టు మూలాల నుండి వెంట్రుకల పొడవునా బ్లాక్ కాఫీని అప్లై చేయండి. ఇలా చేయడం వల్ల నల్ల జుట్టు తెల్లగా మారుతుంది. ఈ చిట్కాతో జుట్టు నల్లగా మారడానికి కొంచెం ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఇది సురక్షితమైనది. ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది.యాను నీటిలో వేసి ఉడికించి, వాటిని మెత్తగా పేస్ట్ చేయాలి. దీన్ని నేరుగా జుట్టుకు అప్లై చేయండి. ఈ రెమెడీని నెలలో మూడు సార్లు చేస్తే మీ తెల్ల జుట్టు బ్లాక్ గా మరియు బ్యూటిఫుల్ గా మారుతుంది.కొబ్బరి నూనె యొక్క అద్భుతమైన ప్రయోజనాలన్నీ మీకు తెలుసు. ఎక్కువగా మనం రోజూ జుట్టుకు కొబ్బరినూనె రాసుకుంటాం. కొబ్బరి నూనెతో కరివేపాకును ఉపయోగించండి. ఇది జుట్టు పెరుగుదల మరియు పోషణలో సహాయపడే చాలా ప్రభావవంతమైన సమ్మేళనం. ఈ మాయిశ్చరైజింగ్ ట్రీట్‌మెంట్ ఉపయోగించిన తర్వాత మీ తలకు మసాజ్ చేయండి. ఇది మీ జుట్టును నల్లగా మారుస్తుంది.అకాల బూడిదను నివారించడానికి ఉల్లిపాయలు పురాతన నివారణలలో ఒకటి. మరియు ఇది ఎల్లప్పుడూ మీ జుట్టు సంరక్షణ దినచర్యలో ఒక మూలవస్తువుగా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయలు బూడిద వెంట్రుకలను భర్తీ చేయడమే కాకుండా వాటి విటమిన్ సితో అద్భుతమైన మెరుపును కూడా జోడిస్తాయి.ఒకరి జుట్టుకు గోరింటను అప్లై చేసే ప్రసిద్ధ సంప్రదాయం సౌందర్య ప్రయోజనాల కోసం మాత్రమే కాదు, ఇది అకాల తెల్లజుట్టును నివారించడంలో కూడా సహాయపడుతుంది.

## తీవ్రమైన ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారా? ఐతే ఈ డైట్ ఫాలో అవ్వండి...

మన శరీరంలోని అనేక వ్యాధులకు వాపు, మంట కూడా కారణం. మీరు అనారోగ్యంతో ఉన్నప్పుడు లేదా మీ శరీరంలో వాపు ఉన్నప్పుడు, మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలా పోరాడాలి. కొందరికి ఏదైనా ఆహారం లేదా ఔషధం తీసుకున్న వెంటనే మంట వస్తుంది. ఇది శరీరానికి హాని కలిగించే ఈ వాపు.అటువంటి దీర్ఘకాలిక మంటను ఎలా పరిష్కరించాలి? మనకు తరచుగా ఇన్‌ఫ్లమేటరీ ఇన్‌ఫెక్షన్లు రావడానికి కారణం మన శరీరంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తక్కువగా ఉండడమే. కాబట్టి ఈ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ నేచర్‌ని పెంచుకోవడానికి మనం తప్పనిసరిగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్ ప్లాన్‌ను పాటించాలి. అందుకే మేము కొన్ని ఆహారాలను సిఫార్సు చేస్తున్నాము. ఈ ఆహారాలలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.వాపు ఉన్నవారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. వీటిలో ఇవి ఉన్నాయి: ప్రాసెస్ చేసిన మాంసాలు, చక్కెర ఆహారాలు మరియు పానీయాలు, వేయించిన తెల్ల రొట్టె, తెల్ల పాస్తా, కూరగాయల నూనె, సోయాబీన్ నూనె, గ్లూటెన్-రకం ఆహారాలు, ప్రాసెస్ చేసిన చిప్స్, ఆయిల్ ఫుడ్స్, అదనపు ఆల్కహాల్ మరియు ఇలాంటి కార్బోహైడ్రేట్ ఆహారాలను నివారించండి.మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..మధుమేహం నియంత్రణకు మరియు బరువు తగ్గడానికి-కాకరకాయ రసం తాగండి?చేదు లేకుండా ఇలా తయారుచేయండి..యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ మన శరీరంలో యాంటీఆక్సిడెంట్లను పెంచుతుంది మరియు సెల్ డ్యామేజ్‌ను నివారిస్తుంది. ఈ కణాలే వ్యాధి ప్రమాదాన్ని కలిగిస్తాయి. కాబట్టి యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ మీకు ఈ విధంగా ప్రయోజనం చేకూరుస్తుంది.దీర్ఘకాలిక మంటను కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌తో నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాసిస్, ఇన్ఫ్లమేషన్, ఆస్తమా, పెద్దప్రేగు శోథ, మధుమేహం, ఊబకాయం, గుండె జబ్బులు, లూపస్, మెటబాలిక్ సిండ్రోమ్, హషిమోటోస్ వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తుంది. స్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి ఈ 8రకాల ప్రోటీన్ ఫుడ్స్ తినండిస్థూలకాయాన్ని తగ్గించుకోవడానికి ఈ 8రకాల ప్రోటీన్ ఫుడ్స్ తినండియాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ గ్రీన్స్, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్, చెర్రీస్, బ్లాక్ ఎండుద్రాక్ష, బ్రోకలీ, కాలీఫ్లవర్, బీన్స్, చిక్కుళ్ళు, గ్రీన్ టీ, రెడ్ వైన్, అవకాడో, ఆలివ్ ఆయిల్, కొబ్బరి, వాల్నట్, బాదం, పైన్ గింజలు, పిస్తాపప్పులు, పసుపు, బెరడు, ముదురు చాక్లెట్, సాల్మన్, సార్డినెస్ మొదలైనవి. శాఖాహార ఆహారం మరియు వాపు శాఖాహార ఆహారం మరియు వాపుశాఖాహార ఆహారం మరియు వాపు శాఖాహార ఆహారం మరియు వాపుశాకాహారులకు ప్లాస్మా ంం ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది మొత్తం ఆరోగ్యానికి సంకేతం మరియు తక్కువ మంటతో గుండె జబ్బులను నివారిస్తుంది. మీరు శాఖాహారం తీసుకున్నప్పుడు మంట తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మరియు ఈ రకమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌లో ఉన్నప్పుడు అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.






# అన్నమయ్య మళ్లీ అక్కినేని హీరోనే..!

అక్కినేని ఫ్యామిలీ హీరోలు వారి ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేసే సినిమాలే కాదు కొన్నిసార్లు ఫ్యాన్స్ కి షాక్ ఇచ్చే సినిమాలు కూడా చేస్తారు. ఏఎన్నార్ సినీ వారసత్వాన్ని నాగార్జున సక్సెస్ ఫుల్ గా కొనసాగిస్తూ వచ్చారు. నాగార్జున తర్వాత వారసులు నాగ చైతన్య, అఖిల్ కూడా తెరంగేట్రం చేసి వాళ్ల టేస్ట్ కి తగిన సినిమాలు చేస్తూ వస్తున్నారు. నాగ చైతన్య డిఫరెంట్ సినిమాలు అటెంప్ట్ చేస్తూ సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగిస్తున్నాడు. ఈ ఇయర్ వచ్చిన తండేల్ తో 100 కోట్ల క్లబ్ లో కూడా చేశాడు నాగ చైతన్య. నాగ చైతన్య డ్రీం ప్రాజెక్ట్స్ .. రీసెంట్ గా నాగ చైతన్య ఒక స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. అందుకే తనకు అన్నమయ్య, శ్రీరామదాసు లాంటి సినిమాలు చేయాలని ఉందని వెల్లడించాడు. ఏ హీరోకి అయినా ఇలాంటి డ్రీం ప్రాజెక్ట్స్ చేయాలి అనే ఆలోచన ఉంటుంది. కానీ తనకు నాన్న చేసిన అన్నమయ్య తరహా సినిమాలు చేయాలని ఉందని అన్నాడు నాగ చైతన్య. అంతేకాదు నిన్నే పెళ్లాడతా, ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు లాంటి సినిమాలు 100 సార్లు పైగా చూశానని.. ఆ సినిమాలు అంత ఇష్టమని.. ఎన్నిసార్లు చూసినా ఆ సినిమాలు బోర్ కొట్టవని అన్నాడు నాగ చైతన్య. తండేల్ తర్వాత విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండుతో సినిమా చేస్తున్నాడు చైతన్య. ఈ సినిమా కూడా థ్రిల్లర్ జోనర్ లోనే వస్తుందని తెలుస్తుంది. వృషకర్మ టైటిల్ తో రాబోతున్న ఈ సినిమా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో చైతన్య సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుంది. చైతన్య కెరీర్ లో ఫస్ట్ టైం థ్రిల్లర్ సినిమా చేస్తున్నాడు. అఖిల్ ఒక సాలిడ్ హిట్.. వృషకర్మ సినిమా షూటింగ్ ఆల్రెడీ జరుగుతుంది. ఈ సినిమా తప్పకుండా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. అక్కినేని 3వ తరంలో నాగ చైతన్య కెరీర్ ని సెట్ రైట్ చేసుకున్నాడు కానీ అఖిల్ మాత్రం కెరీర్ లో ఒక సాలిడ్ హిట్ కొట్టలేదు. తీసిన నాలుగు సినిమాల్లో ఒకటి జస్ట్ ఓకే అనిపించుకుంది. అందుకే లెనిన్ తో అఖిల్ కూడా కమర్షియల్ హిట్ అందుకోవాలని చూస్తున్నాడు. ఇక అన్నమయ్య, శ్రీరామదాసు లాంటి సినిమాలు చేయాలంటే అది అక్కినేని హీరోల వల్లే అవుతుంది. అది కూడా నాగార్జున మాత్రమే చేయాలని ప్రూవ్ చేసుకున్నాడు. ఐతే నాగ చైతన్య తర్వాత అలాంటి డివోషనల్ మూవీస్ చైతన్య చేస్తాడా లేదా అన్న డౌట్ ఉండేది. కానీ నాగ చైతన్యకు కూడా అలాంటి ఆలోచన ఉంది కాబట్టి తప్పకుండా ఫ్యూచర్ లో అలాంటి ఒక సినిమా చూసే ఛాన్స్ ఉంది.





# నేషనల్ క్రష్ మొదటి టార్గెట్ అవుతుందే..?




కొన్నిసార్లు టైం బాగా లేకపోతే ఎలాంటి సంబంధం లేకపోయినా కొందరిని టార్గెట్ చేసినట్టు అవుతుంది. అంతా బాగుంటే ఏమి ఉండదు కానీ ఏదైనా తేడా వస్తేనే ఇలాంటివి జరుగుతుంటాయి. మొన్నటిదాకా సౌత్ నార్త్ అనే తేడా లేకుండా అదరగొడుతూ వచ్చి.. నేషనల్ క్రష్ గా ఆడియన్స్ చేత సూపర్ అనిపించుకున్న రష్మిక ఇప్పుడు తనకు ఏమాత్రం సంబంధం లేని విషయాలకు మొదటి టార్గెట్ అవుతుంది. కొన్నిసార్లు మాట్లాడితే తప్పు అవుతుందనుకున్న టైం లో మరికొన్నిసార్లు సైలెంట్ గా ఉన్నా కూడా మిస్టేక్ అవుతుంది. కన్నడ నటి రష్మిక కిరిక్ పార్టీతో.. నేషనల్ క్రష్ విషయంలో ప్రస్తుతం ఇలాంటి చర్చలే జరుగుతున్నాయి. కన్నడ నటి అయిన రష్మిక కిరిక్ పార్టీతో ఓవర్ నైట్ స్టార్ అవ్వగా ఛలోతో తెలుగు ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నుంచి ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా సూపర్ ఫామ్ కొనసాగిస్తుంది. ఐతే లేటెస్ట్ గా రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 సెన్సేషనల్ హిట్ అయ్యింది. ఆ సినిమా మీద రష్మిక మందన్న స్పందించకపోవడంపై కన్నడ ఆడియన్స్ హర్ట్ అవుతున్నారు. ప్రతి కన్నడ సినిమాకు రష్మిక స్పందించాల్సిన అవసరం లేదు. కానీ కిరిక్ పార్టీ డైరెక్ట్ చేసింది రిషబ్ శెట్టి కాబట్టి అతని డైరెక్షన్ తో పాటు యాక్టింగ్ చేసి అదరగొట్టిన సినిమాపై రష్మిక రెస్పాండ్ అయితే ఐతే దీనిపై మరో వెర్షన్ రష్మికకు సపోర్ట్ చేస్తున్న వారు ఉన్నారు. రష్మిక ఆ సినిమా చూసి ఉండకపోవచ్చు. ప్రస్తుతం ఆమె కూడా వరుస ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంది. అందుకే ఒకవేళ చూసే ఛాన్స్ రాకపోవచ్చని అంటున్నారు. రష్మిక మీద ఈమధ్య కాలంలో వచ్చిన ఫస్ట్ నెగిటివిటీ ఇదే. ఐతే అంతకుముందు రిషబ్ శెట్టి కూడా రష్మిక పేరు చెప్పకుండా మాట్లాడినందుకే రష్మిక ఇప్పుడు కాంతారా 1పై స్పందించడం లేదని అంటున్నారు. అనవసరమైన ఇష్యూస్ లో ఆమె.. ఈ వ్యవహారాలు అన్నీ కూడా రష్మిక ఇమేజ్ ని తగ్గించలేవు కానీ అనవసరమైన ఇష్యూస్ లో ఆమెను పెడుతున్నట్టు ఉంటుంది. ఇక లేటెస్ట్ గా రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఎంగేజ్మెంట్ జరిగింది. అఫీషియల్ గా ఇద్దరు చెప్పలేదు కానీ ఈ టైంలో రష్మికపై ఇలా కొన్ని పాజిటివ్, కొన్ని నెగిటివ్ వార్తలు రావడం కూడా ఆమెను కచ్చితంగా అప్సెట్ చేస్తాయని చెప్పొచ్చు. మొన్నటిదాకా ఆమెను ఆకాశాన్ని ఎత్తిన నెటిజెన్లు ఇప్పుడు కాంతారా 1 విషయంపై రష్మికను కార్నర్ చేయడం మాత్రం కరెక్ట్ కాదని కొందరు అంటున్నారు. మరి ఈ ఇష్యూస్ గురించి రష్మిక ఏదైనా రెస్పాండ్ అవుతుందా అన్నది చూడాలి.

# మూడేళ్ల తర్వాత ప్రభాస్ రొమాంటిక్ బాట!

డార్లింగ్ ప్రభాస్ హీరోయిన్లతో రొమాంటిక్ పాటలు చేసి చాలా కాలమవుతోంది. 'రాధేశ్యామ్' తర్వాత ఆ తరహా సినిమాలు చేయకపోవడంతో హీరోయిన్లతో రొమాన్స్ కే దూరమయ్యాడు. పూర్తిగా యాక్షన్ బ్యాక్ డ్రాప్ సినిమాలు చేయడంతో ఫైట్లు తప్ప పాటలు లేకుండా పోయాయి. కనీసం అతడిపై సోలో పాటలకు కూడా స్క్రిప్ట్ లో ప్రాధాన్యం లేకపోయింది. దీంతో రాజాసాబ్ విషయంలో మాత్రం ఎక్కడా రాజీ పడలేదు. దర్శకుడు మారుతిని అడిగి మరీ ముగ్గురు హీరోయిన్లను పెట్టుకున్నాడు. రాజాసాబ్ లో మాళవికా మోహన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ హీరోయిన్లుగా నటిస్తోన్న సంగతి తెలిసిందే. స్పెయిన్ లో హీరోయిన్లతో మారుతి: మారుతి సినిమా అంటే కంటెంట్ కూడా కాస్త రొమాంటిక్ గానే ఉంటుంది. ఆయన కథలు హీరోయిన్లను డిమాండ్ చేస్తుంటాయి. కాబట్టి లక్కీగా ప్రభాస్ అన్ని రకాలుగా ఈప్రాజెక్ట్ సెట్ అయింది. ఇప్పటికే షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. తాజాగా పాటల చిత్రీకరణ కోసం టీమ్ స్పెయిన్ వెళ్లింది. అక్కడ రెండు పాటల పాటు, కొన్ని సన్నివేశాల చిత్రీకరణ జరగనుంది. ఈ నేపథ్యంలో రాజా ఆడిపాడే హీరోయిన్లు ఎవరెవరు? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభాస్ సహా ముగ్గురి కాంబినేషన్ లో ఈ రెండు పాటలు ప్లాన్ చేసారా? లేక అవి డ్యూయెట్స్ అన్నది తెలి యాలి. పాత మారుతిని తట్టి లేపుతాడా: డార్లింగ్ కి అన్ని రకాలుగా కంపర్ట్ గానే ఈ పాటలు ఉండే అవకాశం ఉంది. కంటెట్ పరంగా చూస్తే ఇదొక రొమాంటిక్ హారర్ కామెడీ జానర్ చిత్రం. మారుతి సినిమాల్లో పాటలు కూడా కథలో భాగంగానే వస్తాయి. పాటలు ఎక్కడా స్టోరీని డీవియేట్ చేయవు. ఆ పాటల్లో తన మార్క్ రొమాంటిక్ యాంగిల్ ని హైలైట్ చేయడం మారుతి ప్రత్యేకత. ఈ నేపథ్యంలో మారుతి మళ్లీ పదేళ్ల వెనక్కి వెళ్లారంటే మాత్రం విధ్వంసమే. అప్పటి మారుతి మళ్లీ రాజాసాబ్ లో కనిపిస్తాడు. అదే జరిగితే రాజాసాబ్ మరో లెవల్లో ఉంటుంది. తదుపరి ప్రచార చిత్రాల్లో రొమాన్స్: మరి 'రాజాసాబ్' ని ఎలా మలుస్తున్నాడు? అన్నది చూడాలి. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో అంచనాలు భారీగా ఏర్పడిన సంగతి తెలిసిందే. వాటిలో ఎక్కడా డార్లింగ్ రొమాంటిక్ యాంగిల్ హైలైట్ అవ్వలేదు. మరి తదుపరి ప్రచార చిత్రాల్లో అందుకు ఆస్కారం ఉంటుందా? అన్నది చూడాలి. సినిమా రిలీజ్ అవ్వడానికి ఎలాగూ మూడు నెలలు సమయం పడుతుంది. ఈ లోగా జనాల్లో సినిమా ఉండాలంటే ప్రచార చిత్రాలతో జి మ్మిక్కులు తప్పని సరే. మరి మారుతి ఎలాంటి స్ట్రాటజీ తో ఉన్నారో తెలియాలి.



# ఆ కేసులో హీరోయిన్‌ను విచారించిన పోలీసులు



బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్‌కుంద్రా ఎప్పుడూ ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తున్నారు. ఈ మధ్య కాలంలో వీరి గురించి వార్తలు లేవు అనుకుంటున్న సమయంలోనే మరో వివాదంతో వీరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. శిల్పా శెట్టి దంపతులపై ఇటీవల కేసు నమోదు అయింది. వ్యాపారవేత్త దీపక్ కొఠారి ఈ కేసును దాఖలు చేసిన విషయం తెల్సిందే. గతంలో శిల్పా శెట్టి దంపతులు బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహణలో భాగస్వామ్యులుగా ఉన్నారు. ఆ సమయంలో దీపక్ కొఠారి నుంచి వ్యాపారం కోసం రూ.60 కోట్లను తీసుకున్నారట. ఆ డబ్బును బిజినెస్‌లో పెట్టకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకున్నారని దీపక్ ఆరోపిస్తున్నారు. ఈ కేసు విషయమై తాజాగా శిల్పా శెట్టిని ముంబై పోలీసులు ఆమె ఇంట్లోనే విచారించారు. విచారణ సుదీర్ఘంగా సాగినట్లు తెలుస్తోంది. శిల్పా శెట్టిని ప్రశ్నించిన ముంబై పోలీసులు ముంబై మీడియా వర్గాలు, ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన పలు డాక్యుమెంట్స్ ను శిల్పా శెట్టి పోలీసుల ముందు ఉంచిందని, విచారణకు పూర్తిగా సహకరించిందట. అంతే కాకుండా ఆమె కేసుకు సంబంధించిన పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిందని తెలుస్తోంది. శిల్పా శెట్టి ఈ మధ్య కాలంలో పోలీసుల ముందుకు వెళ్లడం ఇదే మొదటి సారి ఏమీ కాదు. గతంలోనూ ఈమె కొన్ని కేసులు, ఆరోపణలు, ఆర్థిక అవకతవకల నేపథ్యంలో విచారణ ఎదుర్కొన్నట్లు మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెల్సిందే. ఈసారి ఆర్థిక పరమైన లావాదేవీలకు సంబంధించిన ఇష్యూ కావడంతో కాస్త ఎక్కువ సీరియస్‌గా వ్యవహారం సాగుతుంది అంటూ మీడియా సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. రాజ్ కుంద్రాకు ఈ కేసుతో సంబంధం.. ఇదే కేసు విషయమై అతి త్వరలోనే రాజ్ కుంద్రాను పోలీసులు విచారించే అవకాశాలు ఉన్నాయి అంటూ ముంబై వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఆయన అందుబాటులో లేకపోవడం వల్లే మొదట శిల్పా శెట్టిని విచారించారని, త్వరలోనే ఆయన అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆయన్ను ఈ కేసు గురించి ముంబై పోలీసులు విచారిస్తారని తెలుస్తోంది. ఒకప్పుడు బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టిన వారు, శిల్పా శెట్టి, రాజ్ కుంద్రాలకు డబ్బులు ఇచ్చిన వారు ముందు ముందు మరింత మంది వస్తారు అంటూ మరికొందరు అంటున్నారు. ఈ వ్యవహారం ముందు ముందు పెద్దదిగా మారే అవకాశాలు లేకపోలేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే శిల్పా శెట్టి సన్నిహితులు మాత్రం ఈ కేసు నిలవదని, దీపక్ కొఠారి ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అంటున్నారు. జైలుకు వెళ్లి వచ్చిన రాజ్‌కుంద్రా గతంలో రాజ్ కుంద్రా అశ్లీల వీడియోలను చిత్రీకరిస్తూ, వాటితో వ్యాపారం చేస్తున్నాడు అని ఆరోపణలు ఎదుర్కొన్న విషయం తెల్సిందే. ఆ సమయంలో రాజ్ కుంద్రా జైలుకు కూడా వెళ్లడం అందరికీ తెలిసిందే. బెయిల్ మీద బయటకు వచ్చిన రాజ్‌కుంద్రా పై మరో కొత్త కేసు పడింది.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**